

రాష్ట్రంలో అలర్లు, అశాంతి రేకెత్తించేలా జగన్ ముఠా కుట్రలు చేస్తున్నారు.5 ఏళ్ల వైసీపీ అరాచక పాలన తర్వాత ప్రజలు ఇప్పుడు ప్రశాంతంగా జీవిస్తున్నారు. అది చూసి ఓర్వలేకపోతున్న వైసీపీ నేతలు విద్వేషాలు రెచ్చగొట్టి అశాంతిని నెలకొల్పాలని చూస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి జగన్ వైరస్‌లా మారారు.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్,** ఎమ్మెల్సీ


గురువారం 07.05.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 15 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00






# గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా శ్రీసిటీ

- డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాలి
- డేటా సెంటర్ల నుంచి.. మాన్యుఫ్యాక్టరింగ్ హబ్స్ వరకు ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష్యం
- క్యారియర్ రాక ఏపీ, చంద్రబాబు గారి విజన్ పట్ల నమ్మకానికి నిదర్శనం
- ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా ఏపీ గుర్తింపు పొందింది
- 2027 నాటికి ఏసీల ఉత్పత్తిలో 60శాతం ఏపీ నుంచే
- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దుతాం
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం
- శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్

**శ్రీసిటీ (జర్నలిస్ట్ ఫైల్) :** డేటా సెంటర్ల ఏర్పాటు కేవలం ప్రారంభం మాత్రమేనని.. డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాల్సిన అవసరం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామిక పార్క్ లో క్యారియర్స్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ యూనిట్ కు శంకస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీసిటీ పారిశ్రామికవాడలో ఈ చరిత్రాత్మక సందర్భంగా మీ ముందుకు రావడం గౌరవంగా ఉంది. ఈ రోజ మనం కేవలం ఒక ప్రాజెక్ట్ ను ప్రారంభించడమే కాదు.. భారతదేశ డిజిటల్, ఏఐ అభివృద్ధిని ఆవిష్కరిస్తున్నాం. ముందుగా క్యారియర్ గ్లోబల్ సంస్థ నాయకత్వానికి, ఛైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్ గిట్లిన్ కు హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నా. క్యారియర్ అనేది కేవలం ఒక కంపెనీ మాత్రమే కాదు... ప్రపంచంలో కూలింగ్ రంగంలో విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిన సంస్థ. ఆధునిక ఎయిర్ కండిషనింగ్ ను ఆవిష్కరించడం నుంచి.. 50 బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన గ్లోబల్ శక్తిగా ఎదగడం వరకు క్యారియర్ ఎప్పుడూ ఆవిష్కరణలో ముందువరుసలో నిలిచింది. ఈ రోజు ఆ ఆవిష్కరణ ఏపీకి వస్తోంది.

**గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా శ్రీసిటీ :** క్యారియర్ సంస్థ ఏపీలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 3వేల ఉద్యోగాలను కల్పించనుంది. క్యారియర్ రావడం రాష్ట్రం పట్ల, మన ఎకోసిస్టమ్, మన ముఖ్యమంత్రి గారి విజన్ పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం. శ్రీసిటీ కేవలం ఇండస్ట్రియల్ పార్క్ మాత్రమే కాదు.. ఇదో గ్లోబల్ మానుఫ్యాక్చరింగ్ హబ్. 8,500 ఎకరాల్లో విస్తరించి ఉంది. 31 దేశాల నుంచి 250కి పైగా కంపెనీలు శ్రీసిటీలో ఉన్నాయి. ఇక్కడి నుంచి 6 బిలియన్ డాలర్లకు పైగా ఎగుమతులు జరుగుతున్నాయి. 70వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. వీరిలో సగంమంది మహిళలు ఉన్నారు. ఆటోమొబైల్స్ నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు.. ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి ప్రిసిషన్ ఇంజనీరింగ్ వరకు శ్రీసిటీ మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ కు ఉత్తమ నమూనాగా నిలుస్తోంది. ఈ రోజు మరో గొప్ప ఘనతను తన ఖాతాలో వేసుకుంది.

**ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా ఏపీ గుర్తింపు పొందింది :** ఇండియాస్ కూల్ క్యాపిటల్‌గా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. 9 ప్రముఖ ఏసీ తయారీ సంస్థలు, 30కి పైగా కాంపోనెంట్, సరఫరా భాగస్వాములు,

మిగతా 2లో...


# మంత్రి సత్యకుమార్ ఆగ్రహం

## 51 మంది ప్రభుత్వ వైద్యులకు ఉద్వాసన

- వీరిలో 8 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు
- త్వరలో ఇటువంటి చర్యలే మరో ముగ్గురు ప్రొఫెసర్ల పై కూడా....
- వీరు కాకుండా మరో 33 మంది వైద్యులకు ఛార్జిమెమోల జారీ
- అనధికారిక విధుల గైర్హాజరీలపై ప్రభుత్వం సీరియస్
- బాధ్యతారాహిత్యాన్ని ఉపేక్షించే ప్రసక్తే లేదు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టీకరణ

2 లో





# ఏపీకి లక్ష కోట్ల పెట్టుబడులు

- విశాఖలో రూ.1 లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్‌కు గ్రీన్ సిగ్నల్
- రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ ఎస్ఐపీబీ ఆమోదం
- సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్
- కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు
- తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమ
- రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం... 39 వేల మందికి ఉద్యోగాలు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :**రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వస్తోంది. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ.1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. అలాగే సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును, తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. వీటితో పాటు పలు పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు బుధవారం ఆమోదం తెలిపింది.

**ప్రతీ ఒప్పందం గ్రౌండ్ కావాలి :** రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వచ్చిన ప్రతీ ప్రతిపాదనా ఒప్పందంగా మారాలని...

మిగతా 2లో...

## సీవీడ్ ఆదాయంపై ఎకనామిక్ మోడల్

- తీరప్రాంతాల్లో సముద్ర నాచు పెంపకంపై అవకాశాలు
- న్యూట్రాసిటికల్ ఉత్పత్తుల తయారీలో సీవీడ్ కీలక ముడిసరుకు
- రాష్ట్రంలో ఎస్ హెచ్ జీ మహిళల సీవీడ్ ఫార్మింగ్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష

2

## వేగంగా రైతులకు విత్తన సరఫరా

- మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్
- పంటలకు ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా అధిక ఆదాయం
- వ్యవసాయ, ఉద్యాన పంటల కొనుగోళ్ల అంశంపై సీఎం చంద్రబాబు సమీక్ష




## నెల్లూరుకు అందరూ రండి

- పసుపు పండుగకు మంత్రి సాదర ఆహ్వానం

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'మహానాడు' వేడుకలకు నెల్లూరు జిల్లా సిద్ధమవుతోంది. పార్టీ 44 ఏళ్ల చరిత్రలో మొట్టమొదటిసారిగా ఈ గడ్డపై మహోత్సవం జరగనుంది. దీంతో నెల్లూరు జిల్లాలో పసుపు పండుగ జరగడం ప్రజలందరికీ గర్వకారణమని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

మిగతా 2లో...

## హైకోర్టుకు ముగ్గురు కొత్త న్యాయమూర్తులు



**న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) :**రాష్ట్ర హైకోర్టుకు కొత్తగా ముగ్గురు న్యాయమూర్తులు రానున్నారు. ప్రస్తుతం జ్యుడీషియల్ అధికారులుగా సేవలందిస్తున్న ముగ్గురిని హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో సమావేశమైన కొలీజియం ఈ మేరకు ప్రతిపాదనలు చేసింది. అందుకు సంబంధించిన సిఫార్సులను న్యాయశాఖకు సుప్రీంకోర్టు కొలీజియం పంపింది. ఈ సిఫార్సులను ఆమోదం కోసం రాష్ట్రపతి వద్దకు న్యాయశాఖ పంపింది. ఈ సిఫార్సులకు రాష్ట్రపతి ఆమోదం తెలుపుతూ త్వరలో ఉత్తర్వులు వెలువడనున్నాయి. కొలీజియం సిఫార్సు చేసిన వారిలో సునీత గంధం, ఆలపాటి గిరిధర్, పురుషోత్తం కుమార్ చింతలపూడి ఉన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత



- చంద్రబాబు నీళ్ళు పారిస్తుంటే-జగన్ రక్తం పారిస్తున్నాడు
- 20 గంటలు వెలిగొండ టన్నెల్స్ లో ఉండి పనులు పరిశీలన
- టన్నెల్ లో టీబీఎం ను పరిశీలించిన మంత్రి నిమ్మల
- కార్మికులు, అధికారులకు, ఏజెన్సీ సిబ్బందికి, భరోసా, ఉత్తేజాన్ని ఇవ్వడానికే టన్నెల్ లోకి వెళ్ళాను
- మంత్రి నిమ్మల రామానాయుడు

**వెలిగొండ(జర్నలిస్ట్ ఫైల్) :** సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకుని ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పర్యవేక్షణ నిమిత్తం మంగళవారం మధ్యాహ్నం వచ్చిన ఆయన బుధవారం మధ్యాహ్నం వరకు ఇక్కడే ఉండి పోయారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలవరం తో సహా రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులు ప్రోగ్రెస్ గురించి వివరించారు. పనులు ఇంత సంక్లిష్టమైపోయి నరకయాతన చవి చూడటానికి ఐదేళ్ల జగన్ అరాచక పాలనే కారణమని ఆయన పేర్కొన్నారు. ఇందుకు వెలిగొండ పెద్ద ఉదాహరణ అని అన్నారు. 3000 కోట్ల రూపాయల పనులు మిగిలి ఉండగా జాతికి అంకితం చేసిన ద్రోహి జగన్‌గా

మిగతా 3లో...

## పర్యాటకంతో ఆదాయం




- రూ.4 కోట్లతో పెనుకొండలో రెండు ఎకో పార్కుల నిర్మాణం
- త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లో బోటింగ్ ప్రారంభం
- భారీ ఎన్టీఆర్ విగ్రహం కూడా రిజర్వాయర్ లో ఏర్పాటు
- రూ.450 కోట్లతో వీరన్నకొండపై ఇస్కాన్ ఆధ్యాత్మిక కేంద్రం
- చురుగ్గా సాగుతున్న పనులు
- పర్యాటకంతో ఆదాయ ఆర్జన : మంత్రి సవిత
- వీరన్న కొండ వద్ద ఫారెస్ట్ టోల్ గేట్ ను ప్రారంభించిన మంత్రి సవిత

**పెనుకొండ(జర్నలిస్ట్ ఫైల్) :** రాయలసీమను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో పెనుకొండ ప్రాంతాన్ని కూడా పర్యాటకంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లో బోటింగ్ ప్రారంభించనున్నామన్నారు. రాయలసీమలో సాగు, తాగునీటి కల్పనకు కృషి చేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని గొల్లపల్లి రిజర్వాయర్‌లో ఏర్పాటు చేయనున్నామన్నారు. రూ.450 కోట్లపై నిధులతో వీరన్నకొండపై ఇస్కాన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటక పటంలో పెనుకొండను

మిగతా 3లో...

## మాట నిలబెట్టుకున్న జనసేనాని



- రూ. 55 లక్షల టీటీడీ నిధులతో వర్తనపల్లి శివాలయం పునర్నిర్మాణం
- పాడేరు పర్యటనలో శివాలయాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రివర్యులు
- శిథిలావస్థకు చేరిన ఆలయ పునరుద్ధరణకు హామీ
- పర్యటన ముగిసిన వెంటనే టీటీడీకీ లేఖ... స్పందించిన పాలక మండలి
- శివాలయంతోపాటు అమ్మవారు, గణపతి, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాల ఏర్పాటుకి నిధులు మంజూరు

• వివరాలు 3 లో

# మంత్రి సత్యకుమార్ ఆగ్రహం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** :అనధికారికంగా విధులకు దూరంగా ఉన్న డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పరిధిలోని 51 మంది వైద్యులను విధుల నుంచి శాశ్వతంగా తప్పించినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వీరిలో ఎనిమిది మంది అసోసియేట్ ప్రొఫెసర్లు , 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారని తెలిపారు. ఆరేళ్ల నుంచి విధులకు దూరంగా ఉన్న వారు కూడా వీరిలో ఉన్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్(కాండక్ట్) రూల్స్ (అతిక్రమణ)-3 -1964 అనుసరించి వైద్యులను విధుల నుంచి తప్పించినట్లు పేర్కొన్నారు. ఏడాదికి మించి విధులకు దూరంగా ఉన్న వారిని రాజీనామా చేసినట్లుగా భావించి చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని తెలిపారు. అయినా.. సంజాయిషీ నోటీసులను జారీ చేసి తగిన సమయం ఇచ్చామని చెప్పారు. అయినప్పటికీ స్పందన లేనందున 51 మంది వైద్యులను విధులు నుంచి తప్పించినట్లు మంత్రి సత్యకుమార్ వివరించారు. విధుల నిర్వహణలో అలక్ష్యంగా వ్యవహరించే వారిని, అనధికారికంగా విధులకు దూరంగా ఉండే వారి విషయంలో కఠిన చర్యలు తప్పవని మంత్రి సత్యకుమార్ హెచ్చరించారు. విధుల్లో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టంచేశారు.

**సొంత వ్యాపకాలతో విధులకు డుమ్మా** : బోధనాసుపత్రుల్లో రెగ్యులర్ విధానంలో ప్రభుత్వ నోటిఫికేషన్ల అనుసరించి, విధుల్లో చేరిన వారు అనధికారికంగా డ్యూటీలకు గైర్హాజరవుతున్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి వారు ఎక్కువగా ఉన్నారు. సొంత వ్యాపకాలతో అనధికారికంగా వీరు విధులకు దూరంగా ఉంటున్నందున ఈ ప్రభావం రోగులకు అందే వైద్య సేవలపై తీవ్రంగా కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో మంత్రి శ్రీ సత్యకుమార్ జారీచేసిన ఆదేశాలు అనుసరించి, డీఎంఈ అధికారులు అనధికారికంగా విధులకు దూరంగా ఉన్న వారి వివరాలను సదరు ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి తెప్పించి, జాబితాను సిద్ధం చేశారు. వీరిని అధికారకంగా విధుల నుంచి తప్పించేందుకు అవసరమైన నియమ నిబంధనలను అధికారులు అనుసరించారు.

**అసిస్టెంట్ ప్రొఫెసర్లే అత్యధికం** : అసోసియేట్ ప్రొఫెసర్లలో 8 మంది ఉండగా ఆంధ్ర వైద్య కళాశాలకు చెందిన ఒకరు 2020 ఫిబ్రవరి 7 నుంచి విధులకు దూరంగా ఉన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్లు 41 మంది ఉండగా ఒకరు 2022 ఆగస్టు 22వ తేదీ నుంచి విధులకు హాజరుకావడం లేదు. కడప, అనంతపురం, ఒంగోలు, తిరుపతి, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, నెల్లూరు, మార్కాపురం కళాశాలలకు చెందిన వారు వీరిలో ఎక్కువగా ఉన్నారు. ట్యూటర్లలో ఇద్దరు ఉన్నారు. ఒకరైతే ఏడేళ్ల నుంచి విధులకు దూరంగా ఉన్నారు. ప్రొఫెసర్ల కేటగిరిలో ముగ్గురు దీర్ఘకాలం నుంచి విధులకు దూరంగా ఉన్నారు. వీరి విషయంలోనూ కఠిన చర్యలు త్వరలో ఉండబోతున్నాయి. ఐదుగురు ప్రొఫెసర్లు దీర్ఘ కాలశీ నుంచి విధులకు దూరంగా ఉండగా అధికారుల నోటీసుల జారీ అనంతరం ఇద్దరు విధుల్లో చేరారు

**ప్రభుత్వ కఠిన చర్యలతో విధుల్లో చేరిన 11 మంది వైద్యులు** : ఏడాదికి మించకుండా విధులకు దూరంగా ఉన్న వారు 11 మంది ఉన్నారు. వీరికి డీఎంఈ అధికారులు ఛార్జిమెమోలు జారీచేయగా విధుల్లో చేరారు. మిగిలిన 33 మంది ఇంకా విధుల్లో చేరలేదు. వీరిలో అసోసియేట్ ప్రొఫెసర్లు ఇద్దరు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 31 మంది చొప్పున ఉన్నారు. నిర్ణీత గడువు (ఏడాది) దాటితే ఉద్వాసన వంటి చర్యలు ఉంటాయి. మరోవైపు జీరో వేకెన్సీ పాలసీ కింద నియామకాలను ప్రభుత్వం వెనువెంటనే చేపడుతోంది.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



- ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్)** : ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

బుధవారం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నగరంలో రోడ్డు భద్రత, మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ, పెన్షన్లు, ఉపాధి వంటి అంశాలపై అనేక వినతులు అందాయి.

ప్రత్యేకంగా కోరిటెపాడు-అమరావతి రోడ్ కూడలి వద్ద ప్రమాదకరమైన రోడ్డు వాలు కారణంగా ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. వెంటనే సమస్యను సరిచేయాలని కోరారు. అలాగే నగరంలో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు ఐఆర్సీ ప్రమాణాలకు అనుగుణంగా లేవని, అనధికారికంగా ఏర్పాటు చేసినవి ప్రమాదాలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థలు సక్రమంగా పనిచేయకపోవడంతో ప్రధాన కూడళ్లలో గందరగోళం నెలకొంటోందని, వీటిని త్వరితగతిన పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల నిర్మించిన రోడ్లలో మురుగునీటి పారుదల వ్యవస్థలు సరిగా లేకపోవడంతో వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు.ఎస్వీఎన్ కాలనీ, అశోక్ నగర్ ప్రాంతాల్లో సరైన డ్రైనేజీ సదుపాయాలు ఏర్పాటు చేయాలని స్థానికులు వినతిపత్రాలు అందజేశారు. రామన్నపేటలో కాలువలు నిర్మించి రోడ్డు వేయాలని నివాసితులు కోరగా, ఏటి అగ్రహారం, సత్యనారాయణపురం, శ్రీనివాసరావుపేట ప్రాంతాల ప్రజలు ఉపాధి, నీటి సరఫరా, పెన్షన్ సమస్యలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించి పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. గ్రీవెన్స్ కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నేరుగా చెప్పుకునే వేదికగా నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.



# గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా శ్రీసిటీ

(మొదటి పేజీ తరువాయి)

రూ.12వేల కోట్ల పెట్టుబడులు, వేగంగా విస్తరిస్తున్న హెచ్ వీఏసీ ఎకోసిస్టమ్.. 2027 నాటికి భారతదేశంలో ఏసీ ఉత్పత్తిలో 60శాతం ఏపీ నుంచే వస్తుంది. 2028 నాటికి ఇది 80శాతానికి చేరుతుంది. ఇది కేవలం వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థ్యం. మనందరం కలిస్తే ఇది వందశాతానికి చేరుతుంది.

**డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాలి** : డేటా సెంటర్ల నిర్మాణం, పవర్ ఏఐలో ప్రపంచవ్యాప్తంగా పెద్ద పోటీ నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ఈ రంగంలో ముందంజలో ఉంది. మనం కేవలం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడం మాత్రమే కాకుండా.. వాటిని నడిపించే వ్యవస్థలను కూడా నిర్మించడమే మన లక్ష్యం. డేటా సెంటర్లు కేవలం ప్రారంభం మాత్రమే. పూర్తి ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష్యం. ప్రతి డేటా సెంటర్ కు అడ్వాన్స్ డ్ కూలింగ్ సిస్టమ్స్, హై ఎఫిషియన్సీ చిల్లర్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, కంట్రోల్ సిస్టమ్స్, ప్రిసిషన్ మానుఫ్యాక్చరింగ్ అవసరం. ఇవి లేకుండా డిజిటల్ ఆర్థిక వ్యవస్థ పనిచేయదు. ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు పెరుగుతున్నకొద్దీ.. ఈ భాగాల కొరత కూడా పెరుగుతోంది. ఏపీ, దేశానికి నిజమైన విలువను సృష్టించే అవకాశం ఇక్కడే ఉంది. మనం ఈ డేటా సెంటర్ల కాంపోనెంట్స్ తయారీలో కీలక సరఫరాదారులుగా మారితే.. అది భారతదేశానికి గొప్ప వ్యూహాత్మక ప్రయోజనంగా మారుతుంది. ఎకోసిస్టమ్‌లో భాగంగా క్యారియర్ ఏపీని, శ్రీసిటీని ఎంచుకుంది. ఫార్మారంగంలో దేశం ఏవిధంగా అగ్రగామిగా మారిందో.. అదేవిధంగా డేటా సెంటర్ పరికరాల తయారీలో కూడా దేశం ప్రపంచ నాయకత్వాన్ని సాధించగలదు. డేటా సెంటర్ కంపోనెంట్ తయారీ.. భారతదేశ తదుపరి ఫార్మా రంగం కావచ్చు.

**డేటా సెంటర్ల నుంచి.. మానుఫ్యాక్చరింగ్ హబ్స్ వరకు ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష్యం**: ఈ రోజు క్యారియర్




ఏసీ పరిశ్రమకు శంకస్థాపన ఎంతో ముఖ్యమైంది. క్యారియర్ కేవలం ప్లాంట్ ను ఏర్పాటుచేయడమే కాదు.. మా దీర్ఘకాలిక లక్ష్యానికి కీలకమైన పునాదిగా నిలుస్తుంది. ఈ ప్లాంట్ ద్వారా భారతదేశ హెచ్ వీఏసీ తయారీ బలపడుతుంది. దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుంది. బలమైన లోకల్ సప్లై చైన్ ఏర్పడుతుంది. నెక్స్ట్ జనరేషన్ డేటా ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు బలం చేకూరుతుంది. ఈ విధంగా ఎకో సిస్టమ్ నిర్మిస్తాం. విశాఖలో ఏఐ డేటా సెంటర్ల నుంచి.. రాష్ట్రవ్యాప్తంగా తయారీ కేంద్రాల వరకు భారతదేశ తొలి పూర్తిస్థాయి ఎకోసిస్టమ్ నిర్మించడమే మా లక్ష్యం. ఈ ఎకో సిస్టమ్ లో డేటా సెంటర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, రెన్యూవబుల్ ఎనర్జీ, కూలింగ్, థర్మల్ మేనేజ్ మెంట్, కాంపోనెంట్ మానుఫ్యాక్చరింగ్, స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ఉంటాయి.

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం:**

ఉమ్మడి ఏపీలో చంద్రబాబు గారి 2020 విజన్ ను అందరూ విమర్శించారు. ఆయనను సరిగా అర్థం చేసుకోలేదు. చంద్రబాబు గారు దార్శనిక నేత. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దీనిని కచ్చితంగా సాధిస్తాం. భవిష్యత్ లో కూలింగ్ ముఖ్యపాత్ర పోషిస్తుంది. అందరూ ఏపీనే ఎందుకు ఎంచుకుంటున్నారని అడుగుతున్నారు. ఇందుకు మూడు కారణాలు ఉన్నాయి. అద్భుతమైన ట్రాక్ రికార్డ్, అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఏపీకి ఉన్నారు. కసితో పనిచేసే టీమ్ ఉంది. శాసనసభ్యుల్లో 50శాతం మంది కొత్తగా ఎన్నికైన వారు ఉన్నారు. 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు. నేను సీనియర్ మంత్రిని. రెండో పర్యాయం మంత్రిగా పనిచేస్తున్నాను. చంద్రబాబు గారి విజన్ సాధనకు మేమంతా కసితో పనిచేస్తున్నాం. రెండో కారణం స్పీడ్ ఆఫ్ డూయంగ్ బిజినెస్. అందరం కలిసి చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఒక్క జూమ్ కాల్ తోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏపీకి వచ్చింది. స్పీడ్ అనేది చాలా ముఖ్యం. మూడో కారణం ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఏపీలో నమో అంటే ప్రధాని నరేంద్ర మోదీ గారు, ముఖ్యమంత్రి నాయుడు గారి కలయిక. ఇద్దరూ 75 ఏళ్ల యువకులు. వారిలో 25 ఏళ్ల యువకులు ముగ్గురు ఉన్నారు. భూకేటాయింపుల నుంచి అనుమతుల వరకు మేం మీతో కలిసి ఉంటాం. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. ఏం అవసరం వచ్చినా వాట్సాప్ మెసేజ్ దూరంలో అందుబాటులో ఉంటాం.

**ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం** : ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నాం. పెట్టుబడులు కేవలం డబ్బు కోసం మాత్రమే కాదు.. మన యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పన కోసం నైపుణ్యం పోర్టల్ ను తీసుకువస్తున్నాం. దీనిద్వారా యువతకు పరిశ్రమలకు అవసరమైన శిక్షణ అందిస్తాం. క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నాం. విశాఖ గ్లోబల్ ఏఐ హబ్ గా రూపుదిద్దుకుంటుంది. చివరగా క్యారియర్ ఏపీని ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని... క్యారియర్ సంస్థ ఇక్కడ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెంటర్ ను కూడా ఏర్పాటుచేయాలని మంత్రి కోరారు. అనంతరం మంత్రి లోకేష్ ను సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ సీఈవో డేవిడ్ ఎల్.గిట్లిన్, క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ క్లైమేట్ సొల్యూషన్స్ ఏసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా ప్రెసిడెంట్ మేకేల్ ఎల్.గియర్జెస్, క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సుందరేశన్ నారాయణన్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఆపరేషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మైక్ దుయిజర్, చీఫ్ పీపుల్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నడియా విల్లెనెవ్, శ్రీసిటీ కో-ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక పెట్టుబడి, పరిశ్రమ రాష్ట్రానికి వచ్చే విషయంలో అనుమతుల నుంచి శంకుస్థాపన, ప్రారంభోత్సవం వరకు నిర్దేశిత గడువులోగా జరిగేలా చూడాలన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీల శంకుస్థాపన నుంచి ఉత్పత్తి వరకూ నిర్దుష్టమైన కాలపరిమితిలో జరిగేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజు కూడా జాప్యం జరగకూడదు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనుమతుల జారీ విషయంలో ఏపీ బ్రాండ్ సృష్టించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఇతరుల కంటే మనం ఎలా భిన్నమో ఏపీలో అనుమతులు ఎంత సులభతరమన్నది చాటి చెప్పాలని ఆయన స్పష్టం చేశారు. ఏపీలో ప్రాజెక్టులు రావాలన్న తపన ఉన్న అధికారులను అనుమతులు ఇచ్చే స్థానాల్లో నియమించాలని సూచించారు.

**వన్ ఫ్యామిలీ- వన్ ఎంట్రప్రెన్యూర్‌లో ఎంఎస్ఎంఈలు కీలకం** : సచివాలయంలో జరిగిన 17వ ఎస్ఐపిబి సమావేశంలో 25 ప్రాజెక్టులకు చెందిన రూ.2,01,023 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 39,067 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."పెట్టుబడుల విషయంలో భారీ పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో...ఎంఎస్ఎంఈలకు అంతే ప్రాధాన్యం ఇవ్వాలి. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ విషయంలో ఎంఎస్ఎంఈలు కీలక పాత్ర పోషిస్తాయి. అన్ని పారిశ్రామిక ప్రాంతాలకు గ్యాస్ పైప్ లైన్ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ లో రంగంలో రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా చూడాలి. మన రాష్ట్రంలో ఉద్యాన, వాణిజ్య పంట ఉత్పత్తులకు విలువ జోడింపు జరగాలి. ఆయిల్ పాం, మామిడి, కొబ్బరి, కోకో సహా పలు పంటలకు వ్యాల్యూ అడిషన్ ఇస్తే రైతులకు ఎంతో మంచి జరుగుతుంది" సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో సీఎస్ సాయిప్రసాద్, మంత్రులు టీజీ భరత్, అచ్చెన్నాయుడు, సుభాష్, వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.



**17వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ప్రతిపాదనల వివరాలు :**

**ఇంధన రంగం :**

1.రిలయన్స్ ఇండస్ట్రీస్ - శ్రీసత్యసాయి జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు రూ.51,300 కోట్ల పెట్టుబడులు, 20 వేల మందికి ఉద్యోగాలు
2.క్లీన్ రెన్యూబుల్ ఎనర్జీ హైబ్రీడ్ త్రీ లిమిటెడ్, నంద్యాలలో రూ.155 కోట్ల పెట్టుబడులు, 40 మందికి ఉద్యోగాలు
3.క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ ట్వెల్వ్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులు, 125 మందికి ఉద్యోగాలు
4.క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ థర్టీన్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులు 125 మందికి ఉద్యోగాలు
5.అదాని హైడ్రో ఎనర్జీ ఎలెవెన్ కడప జిల్లాలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ రూ. 12,297 కోట్ల పెట్టుబడులు, 3375 మందికి ఉద్యోగాలు
6.యమాన్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి జిల్లాలో గ్రీన్ హైడ్రోజన్ రూ.9398 కోట్ల పెట్టుబడులు, 5820 మందికి ఉద్యోగాలు
7.అమృత శ్రీ బయో సీఎన్జీ లిమిటెడ్ విజయనగరం రూ.89 కోట్ల పెట్టుబడులు, 402 మందికి ఉద్యోగాలు
8.బాలాజీ బయోఎనర్జీ ఆర్గానిక్స్, నెల్లూరు జిల్లా రూ.59 కోట్ల పెట్టుబడులు, 335 మందికి ఉద్యోగాలు
9.హెచ్ పీసీఎల్ రెన్యూబుల్ గ్రీన్ ఎనర్జీ, ఏలూరు జిల్లా రూ.100 కోట్ల పెట్టుబడులు, 150 మందికి ఉద్యోగాలు
10.ఎనర్జియా బయో ఫ్యూయల్స్ తిరుపతి జిల్లాలో సీబీజీ ప్లాంట్ రూ.59 కోట్ల పెట్టుబడులు, 335 మందికి ఉద్యోగాలు
11.విభా బయో ఫ్యూయల్స్ తూర్పుగోదావరి జిల్లా రూ.67 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు
12.ఐఓసీ జీపీఎస్ రెన్యువబుల్స్ ఎన్టీఆర్ జిల్లాలో సీబీజీ ప్లాంట్ రూ.120 కోట్లు పెట్టుబడులు, 200 మందికి ఉద్యోగాలు,
13.డెల్టా బయోగ్యాస్ పలనాడు జిల్లా రూ. 100 కోట్లు పెట్టుబడులు, 750 మందికి ఉద్యోగాలు

లిఐటీలి

14.రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విశాఖలో డేటాసెంటర్ ఏర్పాటు రూ.1,08,010 కోట్ల పెట్టుబడి, 1000 మందికి ఉద్యోగాలు
15.క్యారియర్ ఎయిర్ కండిషనింగ్, తిరుపతి జిల్లాలో బల్క్ చిల్లర్స్ తయారీ రూ.863 కోట్ల పెట్టుబడులు, 721 మందికి ఉద్యోగాలు.
16.ఎన్ఎస్టీఎల్ డీఆర్డీఓ, అమరావతి క్వాంటం వ్యాలీ రూ.22.5 కోట్ల పెట్టుబడి, 20 మందికి ఉద్యోగాలు

లిఫుడ్ ప్రాసెసింగ్‌లి

17.స్నేహ ఫార్మ్స్ లిమిటెడ్ అనంతపురం, అన్నమయ్య జిల్లాలు, రూ,277.94 కోట్ల పెట్టుబడులు, 435 మందికి ఉద్యోగాలు

**పరిశ్రమలు :**

18.గ్రిడోన్ ఎనర్జీ లిమిటెడ్, కర్నూలు జిల్లా, రూ.3149 కోట్ల పెట్టుబడులు, 320 ఉద్యోగాలు
19.అపోలో టైర్స్ , తిరుపతి జిల్లా, శ్రీసిటీ రూ,6100 కోట్లు పెట్టుబడులు, 1000 మందికి ఉద్యోగాలు
20.ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్, ఫ్రాగ్రెన్సెస్ ఇఫ్కో సెజ్ నెల్లూరు, రూ.3153 కోట్ల పెట్టుబడులు, 172 మందికి ఉద్యోగాలు
21.రాయల్ ఎన్ ఫీల్డ్ , తిరుపతి జిల్లా, రూ.2508 కోట్ల పెట్టుబడులు, 3 వేల మందికి ఉద్యోగాలు
22.చెట్టినాడ్ సిమెంట్స్ , పలనాడు జిల్లా, రూ.1340 కోట్లు పెట్టుబడులు, 360 మందికి ఉద్యోగాలు
23.ఏఏకె సౌత్ ఈస్ట్ ఇండియా కాకినాడ జిల్లా, రూ.171.52 కోట్ల పెట్టుబడులు, 102 మందికి ఉద్యోగాలు
24.ఐటీసీ లిమిటెడ్, గుంటూరు జిల్లా రూ.51.65 కోట్ల పెట్టుబడులు, 50 మందికి ఉద్యోగాలు
25.హ్యాంగ్యో ఐస్ క్రీమ్స్ తిరుపతి జిల్లా రూ.74.49 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు

## వేగంగా రైతులకు విత్తన సరఫరా



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** :ఈ ఏడాది మే 15 నుంచే రైతులకు సాగునీరు అందించనున్న దృష్ట్యా రాష్ట్రంలో వేగంగా విత్తన సరఫరా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖకు దిశానిర్దేశం చేశారు. విత్తనాల సరఫరా కోసం రూ.200 కోట్లు కేటాయించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో బుధవారం ఆయన రాష్ట్రంలో ధాన్యం, అరటి, పొగాకు, ఆయిల్ పామ్ తదితర పంటల కొనుగోళ్లపై సీఎం వ్యవసాయ, ఉద్యాన శాఖలతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా రైతులు పండించే పంటలకు ధరలు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా పంటలకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రైతుకు లాభసాటిగా ఉండేలా నాణ్యమైన పంట దిగుబడులు వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. మరిన్ని పంటలను ప్రకృతి సేద్యం విధానంలో వివిధ పంటలను సాగు చేస్తే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. సేంద్రీయ సాగుకు కంపోస్టు ఎరువును సరఫరా చేసేలా చూడాలన్నారు. ఈ ఏడాది 42.06 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట ఉత్పత్తి వస్తుందని అధికారులు వివరించారు. మొక్క జొన్న సహా ఇతర పంటల ద్వారా ఇథనాల్ తయారీకి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. మామిడిని ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. అరటి, ఆయిల్ పామ్, మిర్చి, కోకో లాంటి పంటలకు సంబంధించి ధరల సమస్య లేదని రైతులకు మంచి ధర లభిస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సీజన్ కంటే ముందే రాష్ట్రంలోని నీటి వనరుల్లో ఫిష్ సీడ్ ను సరఫరా చేయాలని సీఎం స్పష్టం చేశారు. వచ్చే పంట సీజన్ కు 7.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. నాఫెడ్ నుంచి మినుములు ఇతర వాణిజ్య పంటల్ని కొనుగోలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రికి వివరించారు. పీఎండీఎస్ పథకం ద్వారా తక్కువ యూరియా వినియోగానికి ఇచ్చే ప్రోత్సాహకం పై కేంద్రంతో మాట్లాడాలని సీఎం వారికి సూచించారు. మదనపల్లె లో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు కానుందని సీఎం అన్నారు.

## నెల్లూరుకు అందరూ రండి

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల 27, 28, 29 తేదీలలో కొడవలూరు మండలం, కిసాన్ సెజ్ ప్రాంగణంలో జరగనున్న ఈ పసుపు పండుగకు తెలుగు తమ్ముళ్లందరికీ సాదర ఆహ్వానం పలుకుతున్నానని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే ఈ చారిత్రాత్మక సభను విజయవంతం చేసేందుకు లక్షలాదిగా కదలిరావాలని కోరుతున్నానని తెలిపారు. మనందరి సమిష్టి కృషితో ఈ మహానాడును చిరస్మరణీయంగా మార్చుకుందామని మంత్రి ఆనం పిలుపునిచ్చారు.

# సీవీడ్ ఆదాయంపై ఎకనామిక్ మోడల్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** :రాష్ట్రంలోని సముద్ర నాచు ఉత్పత్తులు, విలువ జోడింపు తదితర అంశాల్లో మహిళలు ఆదాయాన్ని ఆర్జించేందుకు వీలుగా ఓ ఎకనామిక్ మోడల్ ను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సముద్ర తీర ప్రాంతాల్లో సీవీడ్ ఫార్మింగ్ తో స్వయం సహాయ సంఘాల మహిళలు, మత్స్యకారులకు అదనపు ఆదాయాల కల్పనపై సీఎం సమీక్ష నిర్వహించారు. సీవీడ్ కల్టివేషన్ ద్వారా ఎస్ హెచ్ జీ మహిళల ఆదాయ మార్గాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచనలు చేశారు. ఏపీలోని సముద్ర తీరప్రాంతాల్లో సీవీడ్ కల్టివేషన్ కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సెంట్రల్ సాల్ట్ మెరైన్ రీసెర్చి ఇనిస్టిట్యూట్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్, సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ తదితర సంస్థల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి వర్చువల్ గా మాట్లాడారు. అమృతా విశ్వ విద్యాపీఠంతో కలిసి మహిళలకు సీవీడ్ కల్చర్ సాగుకు సంబంధించిన అంశాలపై ఓ నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. సీవీడ్ ద్వారా వచ్చే ఆదాయంపై ఓ ఎకనామిక్ మోడల్ ను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సుదీర్ఘమైన తీరప్రాంతంలో సముద్ర నాచు సాగు ద్వారా మహిళలకు ఉపాధి కల్పించేలా వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి వచ్చేలా ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సీవీడ్ ద్వారా వివిధ ఉత్పత్తులు తయారు చేసేందుకు విలువ జోడించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి కోసం జాతీయ, అంతర్జాతీయ సంస్థలను కూడా



సంప్రదించాలన్నారు. మెరైన్ ఉత్పత్తిగా సంపద సృష్టికి సీవీడ్ ఓ కీలకమైన ప్రత్యామ్నాయం అవుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫార్మా సహా, న్యూట్రాసిటికల్ ఉత్పత్తుల్లో ప్రధానమైన ముడిసరుకు గా ఈ సీవీడ్ అంతర్జాతీయ మార్కెట్ ను అందుకోవాలని సీఎం ఆకాంక్షించారు.

# మాట నిలబెట్టుకున్న జనసేనాని



**పాడేరు (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ చొరవతో శిథిలావస్థకు చేరిన శివాలయం పునర్నిర్మాణం కానుంది. అల్లూరి జిల్లా, పాడేరు నియోజకవర్గం పరిధిలోని మారుమూల గ్రామం వర్తనపల్లిలోని శివాలయం పునరుద్ధరణకు టీటీడీ నిధులు మంజూరు చేసింది. పవన్ కళ్యాణ్ విన్నపం మేరకు రూ. 55 లక్షల నిధులు మంజూరు చేస్తూ టీటీడీ పాలక మండలి ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 14వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు ప్రాంత పర్యటనలో భాగంగా వర్తనపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో రోడ్లు, డ్రెయిన్లు పరిశీలిస్తున్న సమయంలో శివాలయాన్ని సందర్శించాలని స్థానికులు కోరారు. భక్తుల కోరిక మేరకు స్వామి వారి దర్శనానికి వెళ్లిన పవన్ కళ్యాణ్ శివాలయం శిథిలావస్థకు చేరడాన్ని గమనించారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలని ఆ గ్రామస్తులు ఉప ముఖ్యమంత్రివర్యులను కోరారు. టీటీడీ సహకారంతో శివాలయం అభివృద్ధికి అవసరం అయిన చేపడతామని వర్తనపల్లి వాసులకు పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. పర్యటన ముగిసిన వెంటనే వర్తనపల్లి శివాలయం నిర్మాణం కోసం టీటీడీకి లేఖ రాశారు. ఆ ప్రాంత భక్తుల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని పునరుద్ధరణ పనులు చేపట్టాలని లేఖలో పేర్కొన్నారు. తక్షణం టీటీడీ సాంకేతిక బృందం వర్తనపల్లిలో పర్యటించింది. గ్రామస్తుల అభిమతం మేరకు శివాలయం పునర్నిర్మాణంతోపాటు సింహవాహనంతో కూడిన అమ్మవారి విగ్రహం, మూషిక వాహనంతో కూడిన గణపతి విగ్రహం, నెమలి వాహనంతో కూడిన సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం, ధ్వజస్తంభం ఏర్పాటుకు అంచనాలు రూపొందించింది. వీటితోపాటు భక్తులు సేదతీరేందుకు బెంచీలు, బోర్ వెల్ తో కూడిన తాగునీటి సౌకర్యం, మైక్ సిస్టం తదితర సౌకర్యాలు కూడా వర్తనపల్లి శివాలయంలో ఏర్పాటు చేసేందుకు టీటీడీ ముందుకు వచ్చింది. ఆలయ పునర్నిర్మాణం కోసం సహకారం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, టీటీడీ పాలక మండలి ఛైర్మన్ బి.ఆర్. నాయుడుకి, పాలక మండలి సభ్యులకు, టీటీడీ అధికారులకి ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

# యువత ఆరోగ్యానికి ఫిట్‌నెస్ కేంద్రాలు అవసరం



- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్**

**విశాఖపట్నం (జర్నలిస్ట్ ఫైల్) :** యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అవలంబించేందుకు ఫిట్‌నెస్ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు.

బుధవారం మధురవాడలో ఏర్పాటు చేసిన ట్రాన్సెండ్ ఫిట్‌నెస్ జిమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమైందని, రోజువారీ వ్యాయామం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

ప్రస్తుతం యువతలో ఫిట్‌నెస్‌పై అవగాహన పెరుగుతున్నదని, ఇలాంటి జిమ్‌లు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేందుకు ప్రోత్సాహకరంగా నిలుస్తాయని అన్నారు. క్రమబద్ధమైన వ్యాయామం, సమతుల్య ఆహారం ద్వారా అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని సూచించారు.

ప్రభుత్వం కూడా ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టి వివిధ కార్యక్రమాలు చేపడుతోందని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, ఫిట్‌నెస్ ఆసక్తి గల వ్యక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తమిళనాడు అసెంబ్లీ రద్దు..



**చెన్నై (జర్నలిస్ట్ ఫైల్) :** తమిళనాడులో టీవికే ప్రభుత్వం ఏర్పాటుపై ఓవైపు సస్పెన్స్ కొనసాగుతుండగా, మరోవైపు తమిళనాడు 16వ శాసనసభ (2021-26)ను గవర్నర్ రాజేంద్ర ఆర్లేకల్ బుధవారంనాడు రద్దు చేశారు. ఈనెల 5 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి.

**గవర్నర్ నిరాకరణ.. ప్రమాణస్వీకారంలో జాప్యం :** ఈనెల 7న ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజయ్ సారథ్యంలోని టీవీకే ఆలోచనగా ఉంది. ఇందుకు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ప్రమాణస్వీకారం మరింత జాప్యమయ్యే అవకాశం ఉంది. తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను విజయ్ కలిశారు. కాంగ్రెస్ ఇచ్చిన మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతి కోరారు. అయితే విజయ్ చూపిన సంఖ్యాబలంతో గవర్నర్ సంతృప్తి చెందలేదు. ప్రభుత్వం ఏర్పాటు టీవీకేకు తగినంత సంఖ్యాబలం లేదని భావించిన గవర్నర్ 118 మంది సభ్యులు సమకూరిన తర్వాత రావాలని సూచించినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. ఈ ఎన్నికల్లో టీవీకే 108 చోట్ల గెలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది సభ్యుల బలం సంపాదించలేకపోయింది. డీఎంకేతో పొత్తులో భాగంగా 5 సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ విజయ్‌కు మద్దతు ప్రకటించింది. విజయ్ గెలిచిన రెండు సీట్లలో ఒక సీటును మినహాయిస్తే టీవీకే సంఖ్యాబలం 112కు చేరుకుంది. దీంతో మరో ఆరుగురి మద్దతు టీవీకేకు అవసరమైంది.

**మద్దతుకు అన్నాడీఎంకే నో.. :** ప్రస్తుతం టీవీకేకు ఎవరు మద్దతు ఇవ్వనున్నారనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. విజయ్‌కు మద్దతిచ్చే అవకాశాలను అన్నాడీఎంకే బుధవారంనాడు నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

# వెలిగొండ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

ఆయన పేర్కొన్నారు. అయినా ఆయనలో కించిత్తు మార్పు రాకపోగా, రఫా రఫా నరుకుతాం, రక్తం చిందిస్తాం, అంటూ బరితెగించి బాహాటంగానే చెబుతున్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే వారు కావాలా? రక్తాన్ని పారించే వాళ్ళు కావాలో ప్రజలు ఆలోచించాలని నిమ్మల ఆవేదన చెందారు.

దాదాపు 20గంటలు వెలిగొండ టన్నెల్స్ లోనే ఉండి లైనింగ్, బెంచింగ్, పనులు పరిశీలించిన మంత్రి ఆ పనుల సంక్లిష్టతను, నాటి జగన్ ప్రభుత్వం నిర్వాకాన్ని చూసి చలించి పోయారు. ఈ నేపథ్యంలోనే వారందరితోపాటు మీడియాతో కూడా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మరోసారి చెప్పారు. వెలిగొండ పూర్తి చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే ధృడ సంకల్పంతో చంద్రబాబు ఉన్నారని మంత్రి చెప్పారు. ఈ కారణంగానే వారం, వారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. తాను పగలు, రాత్రి, టన్నెల్స్ లోనే ఉండి, 5 గ్యాంట్రీల పనితీరును పరిశీలించానని చెప్పారు. మ్యాన్ పవర్, వెహికల్ మూమెంట్ కోఆర్డినేషన్, కార్మికులు, ఏజెన్సీ ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని వారికి సూచించినట్లు వివరించారు. క్లిష్టమైన టన్నెల్స్ లో రాత్రింబవళ్ళూ పనిచేస్తున్న కార్మికులు, అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు భరోసా



కల్పించడానికి, ఉత్తేజాన్ని, విశ్వాశాన్ని పెంచడానికి టన్నెల్స్ లో గడిపానని అన్నారు. ప్రాజెక్టు అవశ్యకతను కార్మికులు, అధికారులకు తెలియజేయడానికే రాత్రి, పగలు టన్నెల్స్ లో ఉండి పనులను పరిశీలించానని చెప్పారు.

టిబిఎం చిక్కుకున్న చోట 30 మీ నడిచి వెళ్ళే దారిలో 3చోట్ల కొండరాళ్ళు ఊడిపడ్డాయి. టన్నెల్-2లో 12వ కి.మీ దగ్గర 9.8మీ వ్యాసం, 175మీ పొడవు ఉన్న టిబిఎం మిషన్ టన్నెల్ లో చిక్కుకుపోయిందని వివరించారు.

టన్నెల్ లో చిక్కుకున్న టిబిఎం మిషన్ తొలగింపు పై హైకోర్టులో స్టే ఉంటే గత వైసిపి ప్రభుత్వం స్టే తీసేయించే ప్రయత్నం చేయలేదని దుయ్యబట్టారు. చంద్రబాబు అడ్వకేట్ జనరల్ తో మాట్లాడి టిబిఎం తొలగింపు ఆవశ్యకతను వివరించి స్టే తొలగించేటట్లు చేశారన్నారు. టిబిఎం దగ్గరకు మామూలుగా వెళ్లలేమని జెసిబి మీద వెళ్లి పరిస్థితిని పరిశీలించామని మంత్రి చెప్పారు.

కష్టపడి లైనింగ్, బెంచింగ్ పనులు పూర్తి చేస్తున్నామన్నారు. అలాగే త్వరలోనే నిర్వాసితులకు 900 కోట్లు అందిచబోతున్నట్లు ఆయన తెలియజేశారు. టన్నెల్స్ నుండి నీళ్ళు తరలించాలంటే టిబిఎం తొలగించాల్సిందేనని అందుకు ట బి ఎం మాన్యుఫాక్చరింగ్ కంపెనీతో సంప్రదింపులు చేస్తున్నామని చెప్పారు. వీలైనంత త్వరగా టిబిఎం తొలగించేలా యాక్షన్ ప్లాన్ కోసం షెడ్యూల్ తయారు చేయాలని అధికారులను ఆదేశించి నట్లు ఆయన పేర్కొన్నారు. ఇన్ని సంక్లిష్టమైన పనులతో వెలిగొండ పూర్తవ్వకుండానే జాతికి అంకితం అంటూ మోసం,దగా చేసిన జగన్ అబద్దాలకు, అసత్యాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచాడన్నారు. 22 నెలల్లోనే రాష్ట్రంలో సాగు, తాగు నీరు అందిస్తూ చంద్రబాబు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. 3850 కోట్లతో హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి, 730 కి.మీ దూరంలోని కుప్పానికి నీరందించిన ఘనత తమదేనన్నారు.

సీజన్ మొదలయ్యేలోగా అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలించేలా పోలవరం ఎడమ ప్రధాన కాలువలో క్లిష్టమైన పనులు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. 2027 పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి, గోదావరి జలాలు ఇటు ఉత్తరాంధ్ర, అటు రాయలసీమకు తరలిస్తా మన్నారు. ఉత్తరాంధ్రలో కీలకమైన 11 ప్రాజెక్టులను 2వేల కోట్లు ఖర్చు చేసి రానున్న రెండేళ్ళలో పూర్తి చేసేలా పనులు చేస్తున్నామని పేర్కొన్నారు.

రాష్ట్రాన్ని 2047 నాటికి అగ్రగామిగా నిలపాలని చంద్రబాబు పని చేస్తుంటే, జగన్ అభివృద్ధికి ఆటంకం కల్గిస్తున్నాడని విమర్శించారు. అంతేకాక పొట్టేళ్లను నరుకుతూ ఆ రక్తాన్ని ఫ్లెక్సీలకు అభిషేకం చేస్తూ ప్రజల్లో భయానికి వాతావరణాన్ని సృష్టిస్తున్నాడని అన్నారు. అందువల్లే ప్రజలే ఆ పార్టీని గొడ్డలి పార్టీగా, గొడ్డలి గుర్తుగా పిలుస్తున్నారని రామానాయుడు అన్నారు.

అందువల్ల ప్రజలు నీరు తీసుకొచ్చి సస్యశ్యామలం చేసే వాళ్ళు కావాలో, రక్తపాతం సృష్టించేవాళ్లు కావాలో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు జలవనురుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, సిఈ రమేష్, ఎస్ఈ అబుతాలేం, ఈఈ లు, ఏజెన్సీ ప్రతినిధులు మరియు ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# పర్యాటకంతో ఆదాయం

(మొదటి పేజీ తరువాయి)

నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పెనుకొండ పట్టణంలోని తిమ్మరుసు సమాధి వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టోల్ గేట్ ను మంత్రి సవిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ముఖ్యంగా రాయలసీమను టూరిజం హబ్ గా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సైతం అమలు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా పెనుకొండ పట్టణాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. దీనిలో భాగంగా పలు ప్రాజెక్టులను చేపట్టామన్నారు. వీరన్నకొండపై రూ.450 కోట్లతో ఇస్కాన్ ఆధ్యాత్మిక కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. కొండ కింద 60 ఎకరాల్లో ఇస్కాన్ ఆధ్వర్యంలో బేస్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ క్యాంపులో విద్యార్థులకు మానసిక వికాసం పెంపొందించేలా కార్యక్రమాలు చేపడతారన్నారు. మానసిక ప్రశాంతత కోసం ప్రవచనాలు, కృష్ణతత్వ బోధనలు చేస్తారని మంత్రి సవిత తెలిపారు.

**రూ.4 కోట్లతో 2 ఎకో పార్కుల ఏర్పాటు :** నగర వన్ యోజన ప్రాయోజిత పథకం కింద పెనుకొండ పట్టణంలో రెండు ఎకో పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. వీరన్న కొండపై రూ.2 కోట్లతో శ్రీకృష్ణదేవరాయ ఫోర్ట్ ఎకో పార్క్, పట్టణంలోని బెంగుళూరు-హైదరాబాద్ హై వే పక్కన మరో రూ.2 కోట్లతో పెనుకొండ ఎకో పార్క్ ను నిర్మిస్తున్నామన్నారు. ఈ ఎకో పార్క్ లో చిన్న పిల్లల ఆటస్థలం, పచ్చిక బయలుతో కూడిన ల్యాండ్ స్కిప్పింగ్, ఓపెన్



జిమ్, స్విమ్మింగ్ పూల్, చిట్టడవిని తలపించేలా మియావాకి ప్లాంటేషన్, రెస్టారెంట్, ట్రెక్కింగ్ పాత్ నిర్మించనున్నట్లు తెలిపారు. శ్రీకృష్ణదేవరాయ ఎకో పార్క్ లో ఆట స్థలం, రెస్టారెంట్, సందర్శకులు బస చేసేలా కాటేజీలు, సన్ రైజ్, సన్ సెట్ వ్యూపాయింట్లు, కొండపైనున్న బైరావని కుంటకు రహదారి ఏర్పాటు వంటి సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి సవిత తెలిపారు.

**త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లో బోటింగ్ ప్రారంభం :** పర్యాటక అభివృద్ధిలో భాగంగా గొల్లపల్లి రిజర్వాయర్ లో త్వరలో బోటింగ్ ప్రారంభించనున్నామని మంత్రి సవిత వెల్లడించారు. రిజర్వాయర్ లో రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగునీరందించిన అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. కుంభకర్ణ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నామని, ఇందుకు సంబంధించిన డీపీఆర్ లు సైతం రూపొందించి, ప్రభుత్వానికి అందజేశామని తెలిపారు. రిజర్వాయర్ లో బోటింగ్ ప్రారంభించడం ద్వారా పట్టణానికి వచ్చే పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చేయడం ద్వారా ఆదాయం కూడా రానుందని, పలువురికి ఉపాధి సైతం లభించనుందని మంత్రి సవిత తెలిపారు.

**టోల్ గేట్ తో అసాంఘిక కార్యక్రమాలకు చెక్ :** అంతకు ముందు తిమ్మరుసు సమాధి వద్ద టోల్ గేట్ ను మంత్ర సవిత ప్రారంభిస్తూ మాట్లాడారు. టోల్ గేట్ ను ఏర్పాటు చేయడం ద్వారా కొండపై అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసే అవకాశం కలుగుతుందన్నారు. కొండపై సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేశారన్నారు. దీనివల్ల కొండపైకి వెళ్లేవారికి భద్రతతో పాటు భరోసా కూడా లభిస్తుందన్నారు. అనంతరం ఆమె వీరన్నకొండ వద్ద మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌరీ(నా )లాడ్జినిపడగొట్టి నష్టపరిహారం చెల్లించినట్లు మాధవరెడ్డి నిరూపిస్తావా??

- **అవాస్తవ మాటలతో తప్పుదోవ పట్టించడం కాదు ఆధారాలు ఉంటె నిరూపించు**
- **గౌరీ లాడ్జి లీజ్ అగ్రిమెంటు రాపించుకోవడానికి వచ్చింది నీవు కాదా?**
- **నీ పేరు కాకుండా మీ కరస్పాండెంట్ వల్లి పేరు పెట్టమన్నది నీవు కాదా?**
- **నా లాడ్జిని పడగొట్టింది నువ్వు కాదా?**
- **నాకు డబ్బు ఇచ్చినట్లు నిరూపిస్తే ఎంతటికైనా నేను సిద్ధం?**
- **నిరూపించకుంటే నీవు ఏం చేస్తావ్ మాధవరెడ్డి?**

**బ్రహ్మంగారి మఠం (జర్నలిస్ట్ ఫైల్ ):** గత కొద్దిరోజుల క్రితం బ్రహ్మంగారి మఠంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఆ కళాశాల ప్రిన్సిపల్ మాధవరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి గౌరీ లాడ్జి ఓనరైన వీరభద్రాచారికి నేను నష్టపరిహారం చెల్లించానని లీజు అగ్రిమెంట్ లో నా ప్రమేయం ఏమీ లేదని అంతా తమ కరస్పాండెంట్ ఎస్.కె వల్లిదే అని నాకు ఆ లీజు అగ్రిమెంట్ కు ఎలాంటి సంబంధం లేదని గౌరీ లాడ్జి పడగొట్టినందుకుగాను నేను డబ్బులు చెల్లించానని మీడియా సమావేశంలో అవాస్తవాలు మాట్లాడినటువంటి విషయం మాట్లాడారని ఆ అంశం పైన బ్రహ్మంగారిమఠంలోని గౌరీ లాడ్జి ఓనర్ వీరభద్రా చారి బ్రహ్మంగారిమఠంలోని స్థానిక ఆంధ్ర కర్ణాటక విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు బ్రహ్మంగారి దేవాలయానికి ఉత్తర భాగాన గౌరీ లాడ్జి అనేటువంటిది ఉందని అప్పుడు నేను ఆంధ్ర బ్యాంకులో ఉద్యోగిగా పనిచేస్తూ ఉండేవారని అలాంటి సమయంలో మాధవరెడ్డి అనే వ్యక్తి నా వద్దకు వచ్చి మఠానికి డిగ్రీ



కళాశాల వచ్చింది మీ లాడ్జి మాకు కళాశాలకు కావాలని నా దగ్గరికి వచ్చారు. తర్వాత వారి పార్ట్నర్ అయిన వల్లిని తీసుకొచ్చారు వారు ఇద్దరు కలిసి మా కళాశాల కావాలని అడిగారు అయితే దానికి సంబంధించి కొంత మొత్తంలో రెంట్ నిర్ణయించి నాకు 10% వాటాను యిస్తానని ఒక ఉద్యోగం కూడా ఇస్తానని నమ్మించి నా యొక్క లాడ్జిని కళాశాల అవసరం కోసం మొత్తం పడగొట్టేసి దాన్ని నాశనం చేశారని అయితే తదుపరి వచ్చిన విశ్వవిద్యాలయ కమిటీ వారు ఆ భవనం డిగ్రీ కళాశాలకు సరిపోదు అనడంతో అక్కడ మూడు నెలల పాటు అక్కడే ఉండి 2016 సంవత్సరంలో బద్వేల్ రోడ్డు లో ఉన్న విశ్వబ్రాహ్మణ సత్రంలోకి(ఆర్టీసీ వారి ) మార్చడం జరిగిందని అయితే నా గౌరీ లాడ్జిని పడగొట్టినందుకుగాను నాకు నష్టపరిహారం చెల్లించమని ఆరోజు నుండి నేను ఉద్యోగం చేసుకుంటూ వారి చుట్టూ తిరుగుతూనే ఉన్నాను అయినా కూడా కనికరించలేకుండా ఇప్పటికీ నాకు నష్టపరిహారం చెల్లించలేదు దానికి రెంటు చెల్లించలేదు లీజు అగ్రిమెంట్ రద్దు చేయలేదు అయితే ఇప్పుడు నేను ప్రభుత్వ ఉద్యోగాలు ఇక్కడ జీవనోపాధి కొరకు నా లాడ్జిని యధావిధిగా కొనసాగిద్దాం అంటే నా దగ్గర ఆర్థిక స్తోమత లేక పడగొట్టిన వారి అంటే ఆరోజు మొదటిగా వచ్చిన మాధవరెడ్డి దీనికి కట్టిస్తానన్నాడు కనుక ఆయనను ఇప్పుడు అడిగితే ఇన్ని రోజులకు అడుగుతున్నావా నాకేం సంబంధం నాకు సంబంధం లేదు అనే విధంగా మాట్లాడుతున్నాడని అలాగే నాకు కొంత మొత్తాన్ని డబ్బులు ఇచ్చారని అవాస్తవాలు పలుకుతున్నాడని మరి ఆ డబ్బులు ఇచ్చినట్లయితే ఎక్కడైనా కూడా ఆధారాలు ఉండాలి కదా లేదా ఎవరైనా సాక్షాలు ఉండాలి కదా అవేవీ లేకుండా నోటి మాటలతో డబ్బులు ఇచ్చాను అంటూ మాయమాటలు చెబుతున్నాడని అవన్నీ కూడా అవాస్తమని వాస్తవాలు ఉంటే మీడియా సాక్షిగా నాకు డబ్బులు ఇచ్చినట్లయితే దాన్ని నిరూపించాలని మాధవరెడ్డికి నేను తేల్చి చెప్పడం జరుగుతుంది అలాగే నా యొక్క లీజు అగ్రిమెంట్ రాయించుకోవడంలో మాధవ రెడ్డి నాకు ఎలాంటి సంబంధం లేదు వల్లికే సంబంధం అంటున్నాడు మరి మాధవరెడ్డికి కళాశాలలో ఎలాంటి సంబంధం లేకుండా అప్పుడు నా యొక్క లాడ్జిలు ఎందుకు పడగొట్టాడు ఏ సంబంధం లేనప్పుడు నాకు ఎందుకు డబ్బులు ఇచ్చానని చెప్తున్నాడు ఏ సంబంధం లేనప్పుడు అతడు కళాశాలలో ఎందుకు కొనసాగుతున్నాడు సంబంధం ఉంది కనుక తప్పించుకోవాలనిమరియు డబ్బులు ఎగరగొట్టే ప్రయత్నం చేస్తూ సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నాడని మీడియా మిత్రులు నాకు న్యాయం చేయాలని మిమ్మల్ని వేడుకోవడం జరుగుతుందని అలాగే నా యొక్క నష్టపరిహారం చెల్లించి నా యొక్క గౌరీ లాడ్జి లీజును రద్దు చేయాలని మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన వివరాలు తెలిపారు.

కరెస్పాండంట్ ఎస్. కే వల్లీ ని వివరణ కోరగా అగ్రిమెంట్ లీజ్ ని ఎ క్షణంలో నైనా కాన్సల్ చేయిస్తాను. కానీ డబ్బులు విషయం మొదటి నుండి మాధవరెడ్డి నే చూస్తున్నాడు అతనికే పూర్తి బాధ్యత అని తెలిపారు.ప్రిన్సిపాల్ మాధవ రెడ్డి ని వివరణ కోరగా నేను వీరభద్రాచారికి డబ్బులు ఇచ్చినట్టు ఆధారాలు ఉన్నాయి రెండు రోజుల్లో ఆధారాలు చూపిస్తాను. అని తెలిపారు.

# అరకొరగా సర్వ సభ్య సమావేశం



- **ముందస్తు అనుమతి లేకుండా అధికారుల గైర్హాజరు**
- **సిబ్బంది తీరు పట్ల అసహనం**
- **గత సమావేశానికి అదే తీరు**

**కాకుమాను (జర్నలిస్ట్ ఫైల్ ):** మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు అధ్యకతన ఎంపీడీఓ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కేవలం కొన్ని శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారు.అధికారుల తీరు పట్ల ప్రజా ప్రతినిధులు ఎంపీడీఓ అసహనం వ్యక్తం చేశారు. ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గత సమావేశానికి పంచాయితి కార్యదర్సులు ఎందుకు హాజరవ్వలేదని ప్రశ్నించారు. సర్వసభ్య సమావేశం జరిగేది మూడు నెలలకు ఒకసారి ఆ రోజు కూడా రావడానికి కుదరడం లేదా అన్నారు.ఏదైనా అత్యవసర మీటింగ్ ఉంటే ముందుగా ఇక్కడ సంబంధిత మండలం స్థాయి అధికారి ఎంపీడీఓ కు తెలియజేయాలి అని అన్నారు.ఎంపీడీఓ తమలపాకుల ఉషారాణి మాట్లాడుతూ సెక్రటరీ ల అవలంభిస్తున్న తీరు సక్రమంగా లేదన్నారు.మండల అధికారికి కూడా విషయాలు తెలియడం లేదన్నారు. ఎవరు వస్తున్నారు ఎవరు రావడం లేదో ఎంపీడీఓ కు చెప్పకుండా కొందరు సెక్రటరీ లు కార్యాలయ ఉద్యిగికి చెప్పడం ఏంటని ప్రశ్నించారు.తహసీల్దార్ బిఓ వెంకట స్వామీ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ తరుపున భూములకు సంబంచిన కార్యక్రమం గ్రామాల వారీగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో రైతుల భూములకు సంబందించిన సమస్యలను గ్రామాలలోనే పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జనగణన కార్యక్రమం జరుగుతుందన్నారు. మండలాన్ని 60 మందికి పైగా సిబ్బంది చే కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు. త్వరలో ప్రభుత్వం కొత్త కార్యక్రమం చేపట్టాబోతున్నట్లు తెలిపారు. అధికారులు వారానికి ఒక గ్రామం లో పర్యటించి ఆ గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారించనున్నట్లు తెలిపారు. నల్ల మడ ఆధునికకరణ కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందనానరు. అనుమతులు వచ్చిన తరువాత కొమ్మూరు, కొండపాటూరు, రేటూరు గ్రామాలలో నిబంధనల మేరకు భూ సేకరణ జరగనున్నట్లు తెలిపారు.నూతన రైల్వే లైన్ ప్రాజెక్ట్ చెన్నై టూ హైదరాబాద్ రైల్వే ట్రాక్ పనులు కూడా వచ్చే ఏడాది తరువాత ప్రారంభిస్తారని అన్నారు. ఈ రైల్వే లైన్ కాకుమను మండలం పరిధిలో కొలిమర్ల,బి కె పాలెం,వల్లూరు, కాకుమాను, కొండపాటూరు గ్రామాల మీదుగా ఉంటుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ రానున్న వ్యవసాయ సీజన్ కు సంబంధించి అవసరమైన ప్రణాళికలు తయారు చేసినట్లు తెలిపారు.విద్యా శాఖ అధికారి 2 విజయ భాస్కర్ మాట్లాడుతూ పది ఫలితాలలో కాకుమాను మండలంలో జిల్లా స్థాయిలో 5 వ స్థానంలో నిలిచిందన్నారు.మొత్తంగా 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉపాధ్యాయ బృందం అందరి కృషి తోనే ఉత్తమ ఫలితాలు సాధించ్చినట్లు తెలిపారు. ఎ పి ఎం సుజాత మాట్లాడుతూ డ్వాక్రా మహిళల ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం వ్యాపారాలు కొరకు ఉన్నతి, స్త్రీ నిది వంటి పలు స్కీమ్ ల ద్వారా రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా డ్వాక్రా సభ్యురాలు పిల్లల పెళ్లి కొరకు మరియు పిల్లల విద్య కొరకు గ్రామ సంఘం నుండి రూపాయి వడ్డీ కు రుణం అందించనున్నట్లు తెలిపారు.ఆసక్తి కలిగిన వారికి డ్వాక్రా తరుపున ప్రోత్సాహస్తున్నట్లు తెలిపారు. ఇవి కాక బ్యాంకు లింకేజి రుణాలు ఇతర స్కీమ్ ల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.ఉప ఎంపీపీ వెంకట రెడ్డి మాట్లాడుతూ తమ ప్రాంతాలలో కొందరు అక్రమంగా కాలువలు తవ్వేసి మట్టిని అమ్ముకుంటున్నారని తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ విచారణ చేస్తామని తెలిపారు.కొండపాటూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి రామ క్రిష్ణ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటి పన్ను ముందస్తుగా చెల్లించే వారికి ప్రభుత్వం 5 శాతం పన్ను రాయితి ఇస్తున్నట్లు తెలిపారు.పలు గ్రామాలలోని ఎస్ డబ్ల్యూ పి సి షెడ్ లకు విద్యుత్ సౌకర్యం లేదని నూతన కనెక్షన్ కు లైన్ ల ఏర్పాటు వంటి ఖర్చులకు పంచాయతీ లో బడ్జెట్ సరిపడా లేవని తెలిపారు. ఉన్నతధికారులు సమీక్షంచి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఐసీడీఎస్ ప్రత్తిపాడు సీడీపీఓ విజయ లక్ష్మి మాట్లాడుతూ ఐసీడీఎస్ తరుపున అందిస్తున్న సేవలు గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఉషారాణి, సివిల్ సప్లై డైరెక్టర్ నక్కల ఆగస్టిన్,ఉప ఎంపీపీ వెంకట రెడ్డి,విద్యా శాఖ అధికకారులు కెనేడి, విజయ భాస్కర్,ఎ ఓ సుధాకర్, పి ఆర్ ఎ ఈ రవీంద్ర రెడ్డి,ఐసీడీఎస్ ప్రత్తిపాడు సీడీపీఓ విజయ లక్ష్మి, సూపర్ వైజర్ లు వెంకాయమ్మ, ప్రేమలత,ఏపీఎం సుజాత,ఇంచార్జ్ ఎ పి ఓ నజీర్,

పలువురు ఎంపీటీసీ లు,ఆయా గ్రమల పంచాయితీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లి ఉపసర్పంచి ప్రేమ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ





**గంగాధార, (జర్నలిస్ట్ ఫైల్) :** గంగాధర మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఉపసర్పంచ్ భీమ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణి చేసారు ఈ సందర్బంగా ఉపసర్పంచి ప్రేమ్ మాట్లాడుతూ ఈ వేసవికాలం దృష్టా ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తరుచూ నీళ్లు తాగాలని , ఎండ ఎక్కువగా అనిపిస్తే కాసేపు నీడన విశ్రాంతి తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమమంలో భాగంగా సర్పంచ్ బాసవేణి శ్రీనివాస్, వార్డు మెంబర్లు, కార్యదర్శి గురుమిత్కాల్ బాబు, కారోబార్ కర్ర సుదాకర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర ఆంజనేయులు, సుంకే లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో పోషకాహార పంపిణీ





**రాయికల్, (జర్నలిస్ట్ ఫైల్) :** రాయికల్ మండలంలోని రాయికల్, ఇటిక్యాల, రామారావుపల్లె అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవుల సందర్భంగా పోషకాహార పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీడీపీఓ జయప్రద ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలు, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల బరువులు, ఎత్తులు కొలిచి తల్లులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం 25 రోజుల పాటు ఉపయోగించుకునే విధంగా బియ్యం, పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతం, బాలామృతం ప్లస్, మురుకులు వంటి సరుకులను ఇంటికి పంపిణీ చేశారు. సీడీపీఓ జయప్రద మాట్లాడుతూ,ఎండలు తీవ్రంగా ఉన్నందున తల్లులు, పిల్లలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎక్కువసార్లు నీరు, పానీయాలు, కొబ్బరి నీళ్లు తాగించడంతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామారావుపల్లె సర్పంచ్ రాజేందర్, సూపర్వైజర్లు మమత, అనూహ్య, అంగన్వాడీ టీచర్లు ఎ.సుజాత,అనురాధ, రమ్య, ఈ.సుజాత, ఆయమ్మలు, గర్భిణీలు,బాలింతలు, తల్లులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## భూపతిపూర్‌లో గ్రామదేవతల పునఃప్రతిష్టకుకరపత్రఆవిష్కరణ



**రాయికల్, (జర్నలిస్ట్ ఫైల్) :** రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామ పంచాయవద కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా సర్పంచ్ గుర్రం భావన– –మహేందర్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూగల సంజీవచారి, కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు రొండ్ల రాజేశం, కార్యదర్శి హరీష్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, కుల సంఘాల పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భార్య లావుగా ఉంది అని విషం పెట్టి చంపిన భర్త కిరణ్



**ప్రొద్దుటూరు**కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం ఈశ్వర్ రెడ్డి నగర్‌లో భద్రిపల్లె పద్మజ ను ఆమె భర్త బద్రి పల్లి కిరణ్ విషమిచ్చి మరియు తలదిండు తో అదిమిపట్టి చంపిన కేసులో భర్తను అరెస్టు చేసినట్లు-ా విభూ కృష్ణ తెలిపారు. ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో-ా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భార్య లావుగా ఉండటం వలన, జంక్ ఫుడ్ అధికంగా తినటం వలన,తన ప్రేమ వ్యవహారం లో అనుమానించి తరచుగా వేదిస్తున్నందున వల్ల చంపినట్లు చెప్పారన్నారు. ..ఎనిమిదేళ్ల క్రితం వివాహమైందని భద్రిపల్లె కిరణ్ ముద్దనూరులోని వారి మామ ఇంటిలోనే ఉంటున్నాడని , ఏడు సంవత్సరాల కుమార్తె కూడా ఉందన్నారు. భార్యని ఎలాగైనా చంపాలని భావించిన భద్రి పల్లి కిరణ్ నెట్లో సెర్చ్ చేసి 80 వేలు విలువచేసే విష పదార్థాన్ని తెప్పించారన్నారు. భార్యను ప్రొద్దుటూరు మండలం ఈశ్వర్ రెడ్డి నగర్ లోని కిరణ్ తల్లిదండ్రుల ఇంటికి గత నెల 26వ తేదీన తీసుకొచ్చారన్నారు. విషాన్ని 29వ తేదీ రాత్రి భార్యకి విషమిచ్చి , ఆమె పడిపోయాక దిండు అదిమిపట్టి ఊపిరాడకుండా చేశారన్నారు. అతనికేమీ తెలియనట్లు భార్య కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పారని వివరించారు. మృతురాలు తండ్రి ముద్దనూరు పట్టణానికి చెందిన బెంగుళూరు రాజకుల్లాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారని,విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చినట్లు పేర్కొన్నారు... పోస్టుమార్టం నివేదిక ఆధారంగా నిందితున్ని అరెస్టు చేసే రిమాండ్ కు పంపినట్లు పేర్కొన్నారు... సమావేశంలో వన్ టౌన్ సిఐ కొండారెడ్డి , ఎస్సైలు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## తిప్పరపు శ్రీనివాస్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**రామ్ మందిర్ ఏరియా, మే 06 జర్నలిస్ట్ ఫైల్) :** గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిప్పరపు శ్రీనివాస్ ఇటీవల హార్ట్ స్ట్రోక్‌కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మంగళవారం శ్రీనివాస్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకుని, వైద్యుల సూచనలు కచ్చితంగా పాటిస్తూ పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి ధాన్యంలో తాలు, గడ్డి, మట్టి లేకుండా చేసేలా రైతులకు అవగాహన కల్పించాలి



**-వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేసిన క్లీనర్లను వినియోగించుకోవాలి**
**-వరిలో తాలు లేకుండా ఉంటే మిల్లర్లకు ధాన్యంలో కోత పెట్టడానికి ఆస్కారము ఉంది**
**-తూకం చేసి వెంటనే లోడింగ్ చేసి కేటాయించిన మిల్లులకు పంపాలి**
**-వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరైన సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలి**
**-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభీ**

**వనపర్తి జిల్లా, మే 06 (జర్నలిస్ట్ ఫైల్) :** ఆత్మకూరు, మదనాపురం,అమరచింత మండల పరిధిలో పామిరెడ్డిపల్లి రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన(ఐకేపీ ) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నమోదు రిజిస్టర్లను తనిఖీ చేసి, ఇన్చార్జిలకు పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేసిన క్లీనర్లను వినియోగించుకుని వరి ధాన్యంలో తాలు, గడ్డి, మట్టి లేకుండా ఉండేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. చాలా చోట్ల వరిలో తాలు,మట్టి,గడ్డి ఎక్కువగా కనిపిస్తుందని అన్నారు. తాలు లేకుండాఉంటే మిల్లర్లకు ధాన్యంలో కోతపెట్టడానికి ఆస్కారముఉండదని సూచించారు. కాబట్టి రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన తమ ధాన్యంలో తాలు లేకుండా, ప్యాడి క్లీనర్లను వినియోగించుకుని శుభ్రపరచు కోవాలన్నారు. ధాన్యం నమోదు రిజిస్టర్లను తనిఖీ చేసిన కలెక్టర్ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులను వరుస క్రమంలో రిజిస్టర్లలో నమోదు చేసుకుని వరుస క్రమంలో తూకం చేసి వెంటనే లోడింగ్ చేసి కేటాయించిన మిల్లులకు పంపాలన్నారు. ట్రాన్స్పోర్ట్ విషయంలో లారీలకు సంబంధించి ఇలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని డి ఎం కు సూచించారు. మదనాపురం మండలం ధాన్యాన్ని మిల్లులకు తరలించిన వెంటనే ట్రక్ షీట్ తెప్పించుకుని, ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి రైతులకు ఖాతాల్లో వేగంగా నగదు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరేనా సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో తాగునీ రు, నీడ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. దాన్ రకం వరి వేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ రకం పంట వేయడం ద్వారా నూక ఎక్కువగా వస్తుందని రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, డి ఎం ఆంజనేయులు, ఆయా మండలాల తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సేవలో ముందున్న బీజేపీ నాయకులు




**మార్కాపురం జిల్లా, మే 06 (జర్నలిస్ట్ ఫైల్) :** మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో సీనియర్ బీజేపీ నాయకులు దప్పిలి వినోద్ కుమార్ రెడ్డి తండ్రిబి స్వర్గీయ దప్పిలి రాజేంద్ర ప్రసాద్ రెడ్డి జ్ఞాపకార్థం గిద్దలూరు పట్టణ ఆర్ టి సి డిపో లో ప్రయాణికుల వేసవి తాపానికి చల్లని నీటిని అందించే ఉద్దేశ్యంతో మట్టి కుండలను ఆర్ టి సి డిపో మేనేజర్ మౌనికకి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ పాల్గొని దప్పిలి కుటుంబం ఎన్నో సంవత్సరాలు గా సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందని, ముందు ముందు వారి కుటుంబం మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని అందుకు ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆశిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాషి వెంకట రామాంజనేయులు, మరియు ఆర్ టి సి మేనేజర్,ఆర్ టి సి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## గచ్చిబౌలివార్డులో కమిషనర్ సృజన క్షేత్రస్థాయి పరిశీలన



**సైబర్‌బాద్, జర్నలిస్ట్ ఫైల్) :** 'ప్రతిరోజూ ఒక వార్డు' కార్యక్రమంలో భాగంగా సీఎంసీ కమిషనర్ సృజన మంగళవారం శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని గచ్చిబౌలి వార్డులో విస్తృతంగా పర్యటించి పౌర సమస్యలను స్వయంగా పరిశీలించారు. స్థానిక నివాసితులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించిన ఆమె, మణికొండ చెరువు కాలుష్య నివారణకు మురుగునీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటుతో పాటు సరస్సు సుందరీకరణ పనులు తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఎన్‌డీపీ రెండో దశలో పెండింగ్‌లో ఉన్న వర్షపు నీటి కాలువల పనులను హెచ్ఎండీఏ సమన్వయంతో పూర్తి చేయాలని, రహదారుల ఆక్రమణలను తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఖాళీ స్థలాలను పార్కులుగా తీర్చిదిద్దడంతో పాటు 2026 వ్యర్థాల నిర్వహణ నిబంధనల ప్రకారం నాలుగు రకాల చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటిన ఆమె, జనగణన స్వయం నమోదు ప్రక్రియలో పౌరులు భాగస్వాములు కావాలని కోరారు. నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించి ప్రతి వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అధికారులకు నిర్దేశించారు

## శంషాబాద్ ఎయిర్పోర్టులో యూపీ క్యాబినెట్ మంత్రి ధర్మవీర్ ప్రజాపతికీ స్వాగతం పలికిన కుమ్మరి సంఘం నాయకులు



**-శ్రీ సేవ ఫౌండేషన్ అధ్యక్షులు మిడిదొడ్డి నరసింహ ప్రజాపతి**

**రంగారెడ్డి, మే 06 జర్నలిస్ట్ ఫైల్) :** ఉత్తరప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ మంత్రి ధర్మ వీర్ ప్రజాపతికి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ శంషాబాద్‌లో ఘన స్వాగతం పలకడం జరిగిందని శ్రీ సేవ ఫౌండేషన్ అధ్యక్షులు మిడిదొడ్డి నరసింహ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు అభిమానులు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రి పర్యటనలో భాగంగా ఈనెల 5వ తేదీ నుండి ఏడో తేదీ వరకు మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రదేశాలను సందర్శించనున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుల సంఘ నాయకులు అభిమానులు వివిధ సామాజిక సంఘ సంస్కర్తలు మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకునేందుకు ఈ అవకాశం కలిగిందని అన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం ప్రజాపతి, నరేష్ ప్రజాపతి, మల్లేష్ ప్రజాపతి, ప్రసాద్ ప్రజాపతి, భూషణ్ ప్రజాపతి, కుల సంఘ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ బహిరంగ సభను విజయవంతం చేయండి



**శేరిలింగంపల్లి, మే 06 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టాక తొలిసారి రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం వారు గోడ రాతలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, సుమారు రూ. 7,823 కోట్ల విలువైన రైల్వే స్టేషన్లు, నేషనల్ హైవేలు, మల్కాపూర్ టెర్మినల్ వంటి ప్రాజెక్టులను మోదీ ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్టులతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందడమే కాకుండా కొత్త ఉద్యోగ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, కాలనీ, బూత్ స్థాయి నుండి ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. వాల్ రైటింగ్స్, పోస్టర్లు, ఫ్లెక్సీలతో విస్తృత ప్రచారం నిర్వహించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మైపాల్ రెడ్డి, వసంతి యాదవ్, రామరాజు, కేశవులు, మణి భూషణ్, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు సాగర్, రమేష్, పద్మా, కాంచన కృష్ణ, జితేందర్, ఆకుల లక్ష్మణ్, అరుణ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## కార్మికురాలి పై సోషల్ మీడియాలో అనుచితంగా పాడిన పాట వారీ పై కఠిన చర్యలకు డిమాండ్




**రామ్ మందిర్ ఏరియా, మే 06 (జర్నలిస్ట్ ఫైల్) :** సింగరేణి మహిళా కార్మికురాలిపై సోషల్ మీడియాలో అనుచితంగా పాట పాడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దళిత సంఘాల నాయకుడు గుమ్మడి కుమారస్వామి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కవ్వంపెల్లి సతీష్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ– సింగరేణి మహిళా దళిత కార్మికురాలను ఉద్దేశిస్తూ అనుచిత పదజాలంతో పాట రూపొందించి, పాడటం అత్యంత దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు మహిళల గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, సమాజంలో తప్పుదారి చూపే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని, కొంతమంది నాయకులు దళిత మహిళలను అన్యాయంగా ఇబ్బందులకు గురిచేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇకపై ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత మహిళనుఅవమానించేలా పాటలు రాసిన వారెవ్వరైనావారి పై ఉపేక్షలేకుండా సస్పెన్షన్‌తో పాటు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దావు రమేష్, పర్ష విజయ్, శానిటేషన్ కమిటీ నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ కారిడార్‌కు మహర్దశ :రూ. 74 లక్షలతో మోడ్రన్ సీసీ రోడ్లు



**శేరిలింగంపల్లి, మే 06 :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలోని హైటెక్ ఫుడ్ కోర్ట్ నుండి యశోద హాస్పిటల్ వరకు రూ. 74 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న సర్వీస్ రోడ్డు విస్తరణ, ఆధునిక సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. హైటెక్ సిటీ ఫ్లై ఓవర్ నుండి యశోద హాస్పిటల్ వరకు నిత్యం ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వాహనదారులకు ఈ రోడ్డు విస్తరణతో పెద్ద ఉపశమనం లభిస్తుందని, సమయం మరియు ఇంధనం ఆదా అవుతుందని ఆయన పేర్కొన్నారు. పనులను నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, రాబోయే వర్షాకాలం లోపు నాలాల పూడికతీత పనులు పూర్తి చేసి వరద నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్, డీఈ దుర్గ ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ శర్మ, నాయకుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తుమ్మలూరు గ్రామంలో
## మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



(జర్నలిస్ట్ ఫైల్) మహేశ్వరం మే 06 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో.. మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి జన్మదిన సందర్భంగా పార్టీ నాయకులు అభిమానులు కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో..అధ్యక్షులు. కటికల శ్రీహరి ప్రధాన కార్యదర్శి. వొళవోజ్, సుభాష్,వార్డ్. సభ్యులు ఏనుగుల. కరుణాకర్,మండల్ ఏసీ సెల్.అధ్యక్షులు బుసగాళ్ల. జంగయ్య,మాజీ బీఆర్ఎస్ అధ్యక్షులు రాజమోని శ్రీనివాస్, మాజీ. ఉప సర్పంచ్, తోకలి,దర్శన్ గౌడ్, పులిగిన్ల,గొవర్ధన్ చారీ, మాజీ వార్డ్ సభ్యులు. వొళవోజ్ అడివేయ్య..ఎస్ రాజు, ఏ సురేష్,ఎం రాజు, జె శేఖర్,వి.యోగి,ఏ శ్రీకాంత్,

## కొత్తూరు మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతాం
### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### రూ.కోటి 30 లక్షలతో ఐమాక్స్ లైట్లు,
### పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శంకర్




షాద్నగర్ నియోజకవర్గం మే 06 (జర్నలిస్ట్ ఫైల్) : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీలో చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నగరాభివృద్ధి నిధుల నుండి రూ.80 లక్షలతో పార్క్ అభివృద్ధి పనులకు,రూ.50 లక్షలతో కొత్తూరు మునిసిపాలిటీలో ఐమాక్స్ లైట్ల పనులకు చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మునిసిపాలిటీ సాధారణ సమావేశంలో పాల్గొని పలు అభివృద్ధి పనులపై,మరియు వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్యలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎన్ బాలాజీ,వైస్ చైర్మన్ డోలి రవీందర్,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, మున్సిపల్ ఏఈ నరేష్,టౌన్ ప్లానింగ్ అధికారి హబీబున్నిసా, కౌన్సిలర్స్ పి మాధవి గోపాల్,సి



చంద్రకళ రాజేందర్ గౌడ్,కోస్గి శ్రీనివాస్,పి సోమ్లా నాయక్,జె అనిత శ్రీనివాస్,వి హేమ దేవేందర్ ముదిరాజ్,మాదారం నర్సింహా,బి ప్రసన్నలత యాదయ్య, సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,మాజీ మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి,జంగ నరసింహ,కర్రోళ్ల సురేందర్,ఎమ్మె సత్తయ్య, ఆంజనేయులు గౌడ్,చిల్కమర్రి నరసింహ,తిగాపూర్ ఆంజనేయులు,అంజి నాయక్,నరసింహ గౌడ్,సుమన్,మునిసిపల్ మేనేజర్లు,సీనియర్ అసిస్టెంట్ లు,జూనియర్ అసిస్టెంట్ లు,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో
## మియాపూర్ లో చలివేంద్రం ప్రారంభం



శేరిలింగంపల్లి మే 06 (జర్నలిస్ట్ ఫైల్) : చలివేంద్రం ప్రారంభం, నిర్వహణ అనేది సేవాభావాన్ని ప్రతిబింబించే గొప్ప కార్యక్రమం అని డీసీసీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహరెడ్డి అన్నారు.వేసవికాలంలో దాహంతో అల్లాడిపోతున్న ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం నిజమైన మానవత్వానికి ఉదాహరణ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ మెయిన్ రోడు వద్ద మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, టి పి సి సి లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీసీసీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి జగదీశ్వర్ గౌడ్



ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు శ్రామిక శక్తి అవార్డు గ్రహీత నల్ల సంజీవరెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, నాయకులు ప్రభాకర్ రెడ్డి, వీరేందర్ గౌడ్ ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ఈ వేసవి కాలంలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం ఒక గొప్ప సేవ.నీరు జీవం' అని మనం చెప్పుకుంటాం.ఆ జీవాన్ని కాపాడటానికి మనం చేస్తున్న ఈ చిన్న ప్రయత్నం ఎంతో విలువైనదని అన్నారు.ఈ చలివేంద్రం ద్వారా ప్రతి ఒక్కరికీ ఉచితంగా శుద్ధమైన నీరు అందించడం ద్వారా సమాజానికి సేవ చేయడం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు మోహనరెడ్డి, బి సి సంఘం ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భేరీ రాంచందర్ యాదవ్, ఆర్ కే సాయన్న, కంటేస్టెడ్ కార్పొరేటర్లు ఇలియాస్ షరీఫ్, బండారు మోహన్ ముదిరాజ్ , అట్టేపల్లి రాంప్రభు, రేపన్ బిక్షపతి, మహేందర్ ముదిరాజ్, గంగాధర్రావు , రాజన్, బి.ఎస్.ఎన్ కిషోర్, బి ఎస్ ఎన్ సాయి, మహ్మద్ ఖాజా, తాండ్ర రామచందర్ గౌడ్, దోర్నాల రవి కుమార్, వెంకట్ రెడ్డి, కట్ల శేఖర్ రెడ్డి, వెంకన్న, శ్రీహరి గౌడ్, కృష్ణ, నరేందర్ ముదిరాజ్, శేఖర్, పూజారి గిరయ్య, గోల్కొండ తిమ్మరాజు, మోదిన గిరి, బాబు, పులి భీమయ్య, ముద్దంగుల గిరి, గోల్కొండ శేఖర్, సాంబయ్య, నరేష్, జెరిపేటి ఈశ్వర్, గుంజ నగేశ్ , మల్లికార్జున రావు, మారుతీ రావు, ఆకుల లక్ష్మణ్, మన్నే సురేష్ ముదిరాజ్, విజయేంద్రసింగ్, విజయ్ ముదిరాజ్, సత్యం, శంకర్ నాయక్, దుర్గేష్ మహిళా నాయకురాలు లు బ్లాక్ అధ్యక్షులు ఉయ్యూరు శ్రీదేవి, సంగీత గౌడ్, శాంత, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వార్షికోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయడం వలన అధిక లాభాలు
### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం మే 06 (జర్నలిస్ట్ ఫైల్) : ప్రజా పాలనా,ప్రగతి ప్రణాళిక -రైతు వారోత్సవంలో భాగంగా నేడు లింగారెడ్డిగూడ పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయం నందు ఉద్యాన శాఖ ఆధ్వర్యం లో డివిజన్ స్థాయిలో ఉద్యాన పంటల సాగు మరియు ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు ..ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయడం వలన అధిక లాభాలు పొందవచ్చునని తెలిపారు. ఉద్యాన పంటలకి ఎక్కువగా ప్రాముఖ్యత ఇవ్వాలని ,సేంద్రీయ పద్ధతుల్లో రైతులు పంటలను పండించాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . డివిజన్ ఉద్యాన అధికారి హిమబిందు గారు మాట్లాడుతూ గత సంవత్సరం అమలు చేసిన పథకాలను మరియు లబ్ధిదారుల వివరాలను తెలియజేశారు .అలాగే ఈ సంవత్సరం ఉద్యాన శాఖలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకాలను వివరించారు ఆయిల్ ఫామ్ సాగు గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు .ఈ కార్యక్రమంలో ఉద్యాన పరిశోధనా సంస్థ , ఉద్యాన విశ్వవిద్యాలయం, సెంట్రల్ సిల్క్ బోర్డ్ నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు వివిధ పంటల పైన రైతులకు అవగాహన కల్పించారు..వివిధ డ్రిప్ కంపెనీలు, కేతి ఫార్మ్స్ ,మన గ్రోమోర్ వారు తమ స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్, వివిధ మండలాల ఎంపీడీవోలు, ఏవోలు, ఏఈవోలు , హెచ్ వో లు రాజేష్ మరియు రుక్మిణి పాల్గొనడం జరిగింది..

## తమిళనాడులో రాజకీయ సంచలనం
### -- విజయ్ దళపతి ఘన విజయం



(జర్నలిస్ట్ ఫైల్) మహేశ్వరం మే6: డాక్టర్ జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్,డాక్టర్ బాబు జగజీవన్ రావ్, పెరియార్ రామస్వామి,ఛత్రపతి సాహు మహారాజ్,నారాయణ గురువు ఆశీస్సులతో తమిళనాడు రాజకీయాల్లో చారిత్రాత్మక మార్పు చోటుచేసుకుంది.దశాబ్దాలుగా డీఎంకే,అన్నా డీఎంకే పార్టీలకే మద్దతు ఇస్తూ వచ్చిన ప్రజలు ఈసారి విప్లవాత్మక నిర్ణయం తీసుకుని,బడుగు బలహీన వర్గాల నాయకుడు,పేదల బిడ్డగా గుర్తింపు పొందిన టీవీకే అధినేత విజయ్ దళపతికి ఘన విజయం అందించారు.ఈ విజయంపై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హర్షం వ్యక్తం చేస్తూ శు భాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ -- ఇది కేవలం ఒక నాయకుడి విజయం మాత్రమే కాకుండా,దేశవ్యాప్తంగా అణగారిన, దళిత,పీడిత వర్గాల రాజకీయ శక్తి పెరుగుదలకు నాంది అని పేర్కొన్నారు.ఎన్నో అవమానాలు,అడ్డంకులను అధిగమిస్తూ సామాజిక సేవలో ముందుండిన విజయ్ దళపతి విజయం,సమాన హక్కుల సాధనకు దారితీసే కీలక అడుగుగా అభివర్ణించారు.రావుగళ్ళ బాబు మాదిగఎం.ఎస్.పీ జిల్లా అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా

## క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన
## బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం మే 06 (జర్నలిస్ట్ ఫైల్) : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని ఫరూఖ్ నగర్ మండలం హాజిపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ ఇస్నాతి గంగాధర్ ఆధ్వర్యంలో హాజిపల్లి ప్రీమియం లీగ్ 2 క్రికెట్ టౌర్నమెంట్ నిర్వహించడం జరిగింది.ఈ క్రికెట్ పోటీలు ముగింపు సందర్భంగా క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానోత్సవానికి బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్ హాజరై బహుమతులు మరియు క్యాష్ ప్రైజ్ ప్రధానం చేయడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువతకు చదువుతోపాటు క్రీడలు కూడ ఎంతో అవసరం అని అన్నారు. క్రీడలు ఆనందం, ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక బలాన్ని చేకూరస్తాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న ఉపసర్పంచ్ గంగాధర్ ను విష్ణువర్ధన్ రెడ్డి గారు అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చించొటి కుమార్, శశిధర్, నవీన్, రాజు, హరినాథ్, విష్ణు, నరేందర్, రాఘవేందర్, అంజి, మహేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

## షాద్ నగర్ కు టీఆర్ఎస్ కవిత రాక..!
### పాలమూరు నుంచే తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవితమ్మ తొలి అడుగు
### కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై గళమెత్తనున్న టీఆర్ఎస్ అధినేత్రి
### 8న రంగా రెడ్డి జిల్లా చౌదరిగూడెం వద్ద పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ



షాద్నగర్ నియోజకవర్గం మే 06 (జర్నలిస్ట్ ఫైల్) : తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీని స్థాపించిన తర్వాత ఆ పార్టీ అధినేత్రి, ఉద్యమ నాయకురాలు కల్వకుంట్ల కవిత పాలమూరు గడ్డ మీది నుంచే రాజకీయంగా మొదటి అడుగు వేయనున్నారని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ స్థాపించిన తర్వాత జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు తీసుకుని ముందుకు సాగుతానని ప్రకటించిన కల్వకుంట్ల కవితమ్మ అన్నట్టుగానే ఈనెల 8న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి కృష్ణా జలాల సాధనకు శంఖారావం పూరించనున్నారని అబ్నారు. 8న ఉదయం జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని కవితమ్మ అదే రోజు సాయంత్రం పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రతిపాదించిన కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సమీపంలోని చౌదరిగూడెం వద్ద నిర్వహించే సభలో పాల్గొని ప్రసంగిస్తారు అని తెలియజేశారు.తెలంగాణ రాక్షన సేన (టీఆర్ఎస్) పార్టీ స్థాపించిన తర్వాత తన మొదటి ప్రాధాన్యతగా కృష్ణా జలాల సాధనకు శ్రీకారం చుట్టారని. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకుని 12 ఏళ్ల గడిచిన తర్వాత కూడా కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ వెనుకబడి ఉండటానికి పాలకుల లోపభూయిష్ట విధానాలే కారణమని పలు వేదికలపై నుంచి కవితమ్మ స్పష్టం చేశారని అన్నారు. కృష్ణా, గోదావరి నీళ్లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మన బీళ్లకు మళ్లించుకునేందుకు తమ వద్ద స్పష్టమైన విధానాలు ఉన్నాయని కూడా వారు ప్రకటించారు. ఈ క్రమంలోనే కృష్ణా నీళ్ల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ ప్రకటించే దిశగా అడుగులు వేస్తున్నారు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదట శంకుస్థాపన చేసిన పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టు 11 ఏళ్ల గడిచిన తర్వాత కూడా 50 పనులు పూర్తి చేయకపోవడంపై "జనంబాట" కార్యక్రమంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ప్రాజెక్టుకు సత్వర అనుమతులు సాధించడంతో పాటు పనులు వేగంగా పూర్తి చేయించడానికి ఉద్యమ ప్రణాళిక ప్రకటించే దిశగా కవిత్మ అడుగులు వేస్తున్నారని తెలంగాణకు హక్కుగా దక్కే ప్రతి చుక్క నీటిని మన బీడు భూములకు మళ్లించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు అని పాండురంగా రెడ్డి అన్నారు.

## మే 10 పరేడ్ గ్రౌండ్స్‌లో
## జరిగే ప్రధాని మోదీ భారీ సభను విజయవంతం చేద్దాం



షాద్నగర్ నియోజకవర్గం మే 06 (జర్నలిస్ట్ ఫైల్) : ఖాటేదాన్ డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మోదీజీ సభ ఇంచార్జ్, బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారి వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ వెంకట్ రమణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన సందర్భంగా వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని తెలిపారు. అలాగే సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మోదీజీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు అవకాశాలు, తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ప్రజల్లో బీజేపీపై విశ్వాసం మరింత పెరుగుతోందని, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. మోదీజీ సభకు ప్రజలు, యువత, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి గోడ రాత కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా నాయకులు రావుల భాస్కర్ నవార్ మురళీధర్ రెడ్డి సంతు గౌడ్ శ్రీకాంత్ రెడ్డి బాబు రామారావు రాజు స్వామి. ఎల్వి రెడ్డి మధుసూదన్ రెడ్డి చింటూ రెడ్డి శంకర్ రెడ్డి రాంబాబు.మహిళా మోర్చా నాయకురాలు ఉడుత లక్ష్మి జయంతి తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతిలో ఉత్తీర్ణైన విద్యార్థులను సన్మానించిన సర్పంచ్
### -గట్టు ఇప్పలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు
### మరియు ఉపాధ్యాయులను సన్మానించిన సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్



మే 06 (జర్నలిస్ట్ ఫైల్) తెలకొండపల్లి: తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను సన్మానించిన సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ ,ఉపసర్పంచ్ దేరంగుల అనిత విజయ్ మరియు వార్డు సభ్యులు...ఇటీవలే విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఉన్నతమైన ప్రతిభ కనబరిచిన గట్టు ఇప్పలపల్లి పాఠశాల విద్యార్థులు మరియు వారి గురువులైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య,రాములయ్య,లక్ష్మణ్,శ్రీనివాస్,చంద్రశేఖర్, క్రాంతి కుమార్ సార్ మరియు ప్రేమయ్య ఉపాధ్యాయులను గట్టు ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్, ఉపసర్పంచ్ అనిత విజయ్, గ్రామ వార్డు సభ్యులు మరియు ఏ ఏ పి సి చైర్మన్ ప్రేమలత ఆధ్వర్యంలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల విద్యార్థులు పల్లపు గీతాంజలి -564, బాణావత్ అరుణ్ -541, బోయిన్పల్లి అక్షర శ్రీ 516,కళ్యాణ్ కార్ నందిని 507, కళ్యాణ్ కార్ అశ్విని 506, రిత్విక రెడ్డి 496ల తో పాటు పదవ తరగతిలో పాసైన అందరి విద్యార్థులను సన్మానించి పాఠశాల అభివృద్ధికి విద్యార్థులలో విజ్ఞానం పెంపొందించడం కోసం ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చేసే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సాయ సహకారాలు అందిస్తామని గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వజీద్.వార్డు సభ్యులుకొండమోని రాజశేఖర్.దుబ్బ మల్లేష్.శెట్టి రాజశేఖర్. కొమ్ము సురేష్.ఎంగి వెంకటమ్మ రాజు.గాదేరేణు రెడ్డి.ఉపాధ్యాయ బృందం.తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి
### రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య
### ఉత్తర తెలంగాణా జిల్లాల స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మే 06 (జర్నలిస్ట్ ఫైల్) : స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ,ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు.అనవసర వ్యయాన్ని తగ్గించుకుని,ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ,వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఉత్తర తెలంగాణా స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు నిర్వహించారు.స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు,అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని,సభ్యుడు ఎస్.సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు.కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్,ఉత్తర తెలంగాణా జిల్లాల నుండి విచ్చేసిన అదనపు కలెక్టర్లు తమతమ జిల్లాలలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు.నగర పాలక సంస్థలు,మున్సిపల్ పట్టణాలు,గ్రామ పంచాయతీలలో పారిశు ధ్యం,తాగునీటి సరఫరా,వీధి దీపాలు,తడి,పొడి చెత్త సేకరణ,పచ్చదనం పెంపు,పన్ను వసూళు ,,స్వయం ఉపాధి పథకాల అమలు,ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు,గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం,ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ......గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు.దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ,వారి సామాజిక,ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు.ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని,పల్లె,పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు.చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి,అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు.ఆర్థిక అసమానతలు,సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి,మానవ సంపద,వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు.ఈ దిశగా ప్రజలకు,ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు.అన్ని గ్రామ పంచాయతీలు,మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా,పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు.ఇటీవలే కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచ్ లు,మేయర్లు,చైర్ పర్సన్లు,కార్పొరేటర్లు,కౌన్సిలర్లు ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం,స్థానిక సంస్థల బలోపేతంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు.నిధుల కోసం పూర్తిగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా స్థానికంగా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు.పన్ను వసూళ్లు,ప్రకటనలపై వచ్చే రాబడి,వృత్తి పన్ను,వ్యాపార వాణిజ్య సముదాయాలు,ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు.స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై ప్రజాప్రతినిధులు,అధికారుల నుండి సలహాలు స్వీకరించారు.వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు.సదస్సులో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి,ఉత్తర తెలంగాణ జిల్లాల అదనపు కలెక్టర్లు దిలీప్ కుమార్,అశ్విని తానాజీ వాకడే,రాజాగౌడ్,చంద్రయ్య,వెంకటేశ్వర్లు,నిజామాబాద్ జెడ్పీ సీ.ఈ.ఓ సాయగౌడ్,డీపీఓ శ్రీనివాస్,మున్సిపల్ చైర్ పర్సన్లు,కమిషనర్ లు,డీఎల్పీఓలు,ఎంపీడీఓలు,ఎంపీఓలు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మైనారిటీల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి

- అన్ని రంగాల్లో భాగస్వామ్యం కల్పించేలా నిర్ణయాలు
- విద్య, ఆరోగ్య, సామాజిక, ఆర్థిక రంగాల్లో ప్రాధాన్యం
- మైనారిటీ మహిళల జీవనోపాధికి చర్యలు
- పీఎంజేవీవై పథకం ద్వారా అభివృద్ధి పనులు
- మైనారిటీలకు విరివిగా రుణాలందించేందుకు ప్రణాళికలు
- మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ సమావేశంలో చైర్మన్ నసీర్



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్): మైనారిటీలకు విద్య, ఆరోగ్య, సామాజిక, ఆర్థిక సామాజికపరంగా అండగా నిలిచేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం ఉండవల్లిలోని సెక్రటేరియట్ లో మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు హాజరు కాగా చైర్మన్ నసీర్ సమీక్షించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీల సంక్షేమ, అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చిస్తూనే మైనారిటీలకు మరింత మేలు జరిగేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ వెనుకబడిన మైనారిటీ వర్గాలకు విద్య, ఉద్యోగావకాశాలు, స్కిల్ డెవలప్ మెంట్ వంటి అంశాలలో ప్రాధాన్యత కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రధాన మంత్రి జనవికాస్ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.275 కోట్లు మంజూరయ్యాయని, వీటికి యూసీలు సమర్పించకుండా మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో అప్పట్లో నిధులు నిలిచిపోయాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో రూ. 275 కోట్ల నిధుల విడుదల చేయించారని చెప్పారు. ప్రధానమంత్రి జనవికాస్ యోజన కింద వెయ్యి కోట్ల రూపాయలతో డీపీఆర్ లు సిద్ధం చేశామని తెలిపారు. వీటిలో గుంటూరులోని వెల్ఫేర్ సెంటర్ స్థలంలో ప్రభుత్వాస్పత్రి భవనాలు, నంద్యాలలో హాస్టల్స్ నిర్మాణం వంటివి ఉన్నాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మౌజన్ రూ.10 వేలు, ఇమామ్ లు రూ.5 వేలు ఇవ్వకుండా నిలిపేసిన గౌరవ వేతనం బకాయిలను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేశామని చెప్పారు. అర్హులైన మౌజన్లు, ఇమామ్ లకు కూడా నూతనంగా మంజూరు చేయడంపై ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఏళ్ల తరబడి ప్రార్థనాలయాలకు అవసరమై పొజిషన్ సర్టిఫికెట్స్ అందించేలా ప్రభుత్వానికి నివేదించామన్నారు. ముస్లిం మహిళల ఆర్థిక, విద్యాపరంగా జీవన స్థితిగతులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా స్కిల్ డెవపల్ మెంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్ల కేటాయించినట్లు చెప్పారు. ముస్లిం విద్యార్థులకు కాంపిటేటివ్ పరీక్షల్లో ఉచిత శిక్షణ అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మైనారిటీ హాస్టళ్లలో 1200 మందికి అవకాశం ఉంటే కేవలం 550 మంది మాత్రమే ఉన్నారని, దీనిపై జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్లతో మాట్లాడుతున్నామని, శాసనసభ్యుల సహకారంతో ముందుకు వెళ్లనున్నామని చెప్పారు. మైనారిటీలకు బ్యాంకుల ద్వారా అందించే రుణాలపై లీడ్ బ్యాంక్ మేనేజర్ తో త్వరలో సమావేశమవుతామని, వ్యవసాయ, విద్య, ఉపాధి రుణాలు అందించేలా కృషి చేస్తామన్నారు.
బీసీ–ఈ కి సంబంధించి దూదేకుల సోదరుల సమస్యల పరిష్కారంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మెగా డీఎస్సీలో ఉర్దూ టీచర్ల నియామకం, రేషనలైజేషన్ లో భర్తీ వంటి అంశాలపై చర్చించి ఖాళీ పోస్టుల విషయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామని స్పష్టం చేశారు. మైనారిటీల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## కక్కయ్య గుడి వద్ద ఉచితంగా ఆయుర్వేద వైద్య శిబిరం



బ్రహ్మంగారి మఠం (జర్నలిస్ట్ ఫైల్ ): బ్రహ్మంగారిమఠం మండలంలోని స్థానిక కక్కయ్య గుడి వద్ద ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ మహేష్ పల్లా నిర్వహించారు. వైద్య శిబిరానికి గ్యాస్ ట్రబుల్ మోకాళ్ల నొప్పులు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు డయాబెటిస్ బిపి వంటి వ్యాధిగ్రస్తులు సుమారు 50 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది. అంతేకాకుండా దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు ఆయుర్వేద వైద్యశాల యందు మందులు అందుబాటులో ఉన్నాయని అవసరమైన వారు వైద్యశాలకు వచ్చి మందులు తీసుకోవచ్చు అని శిబిరానికి వచ్చిన పేషంట్లకి డాక్టర్ మహేష్ తెలిపారు.

## పెండ్లి కుమారుడుగా పూజలందుకున్న వైకుంఠపురవాసుడు



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్): మంగళవాయిద్యములు, వేదమంత్రాల నడుమ శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధానం, వైకుంఠపురంలో స్వామి వారు పెళ్ళి కుమారుడుగా భక్తులకుదర్శనమిచ్చారు.
డెల్టా ప్రాంతంలో ద్వితీయ తిరుపతిగా భాసిల్లుతున్న, శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వైకుంఠపురము నందు, స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ సహాయ కమీషనర్ వి. అనుపమ పర్యవేక్షణలో,ఆలయ అర్చక స్వాములు అళహరి రవికుమార్, శ్రీనివాసగౌతమ్, వేదాంతం నాగమారుతి ల, ఆధ్వర్యంలో, స్వామి వారిని పెండ్లి కుమారుడిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అంకురారోపణ ధ్వజారోహణ,తొలిరోజు కార్యక్రమాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పూజా కార్యక్రమాలలో ఆలయ కార్యాలయ సిబ్బంది, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

## వివిఐటియులో ఎన్‌సిసి ప్రత్యేక వార్షిక శిక్షణ శిబిరం



అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ వేదికగా ఎన్‌సిసి 2(ఎ ) బాయ్స్ బెటాలియన్ ప్రత్యేక వార్షిక శిక్షణ శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని కల్నల్ లూనిక్ బసు రాయ్ అధికారికంగా ప్రారంభించి, క్యాడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. పది రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణా శిబిరంలో గుంటూరు రేంజ్ పరిధిలోని వివిధ పాఠశాలలు మరియు కళాశాలల నుండిం సుమారు 485 మంది క్యాడెట్లు పాల్గొన్నారు. క్యాడెట్లకు డ్రిల్ పరేడ్, ఆయుధ శిక్షణ, నాయకత్వ నైపుణ్యాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థినులలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు దేశభక్తి పెరుగుతాయని, ఇది వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి భవిష్యత్తులో రక్షణ రంగంతో పాటు ఇతర ఉన్నత రంగాలలో స్థిరపడటానికి ఒక బలమైన పునాదిగా నిలుస్తుందని కల్నల్ లూనిక్ బసు రాయ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ వేదికగా ఎన్‌సిసి 2(ఎ ) బాయ్స్ బెటాలియన్ ప్రత్యేక వార్షిక శిక్షణ శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని కల్నల్ లూనిక్ బసు రాయ్ అధికారికంగా ప్రారంభించి, క్యాడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. పది రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణా శిబిరంలో గుంటూరు రేంజ్ పరిధిలోని వివిధ పాఠశాలలు మరియు కళాశాలల నుండి సుమారు 485 మంది క్యాడెట్లు పాల్గొన్నారు. క్యాడెట్లకు డ్రిల్ పరేడ్, ఆయుధ శిక్షణ, నాయకత్వ నైపుణ్యాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థినులలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు దేశభక్తి పెరుగుతాయని, ఇది వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి భవిష్యత్తులో రక్షణ రంగంతో పాటు ఇతర ఉన్నత రంగాలలో స్థిరపడటానికి ఒక బలమైన పునాదిగా నిలుస్తుందని కల్నల్ లూనిక్ బసు రాయ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంపత్ నగర్‌లో రూ.6.5 కోట్లతో నూతన విద్యుత్ ఉపకేంద్రం

- నూతన విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి
- కొండా వెంకటపయ్య కాలనీ, శ్రీనివాసరావు తోట, కృష్ణబాబు కాలనీ, పార్వతి పురం, సంపత్ నగర్, రామానామ క్షేత్రం, అడపా వారి బజార్, ఆర్. అగ్రహారం, నల్లచెరువు ప్రాంతాలకు తీరనున్న లోఓల్టేజి సమస్య



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని సంపత్ నగర్‌లో సుమారు రూ. 6.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన విద్యుత్ ఉపకేంద్రానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటుతో కొండా వెంకటపయ్య కాలనీ, శ్రీనివాసరావు తోట, కృష్ణబాబు కాలనీ, పార్వతి పురం, సంపత్ నగర్, రామానామ క్షేత్రం, అడపా వారి బజార్, ఆర్. అగ్రహారం, నల్లచెరువు ప్రాంతాలకు తీరనున్న లో ఓల్టేజి సమస్య తీరనున్నదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమలో అధిక జనాభా, ప్రభుత్వ కార్యాలయాల సమీకరణం వల్ల విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండటంతో రెండు సబ్‌స్టేషన్ల అవసరం ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ఉపకేంద్రంలో 1ఐ5 వీవీా పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు నాలుగు 11 కేవీ ఫీడర్లు ఏర్పాటు చేయబడుతున్నాయని, ఈ ఉపకేంద్రం ద్వారా కొండా వెంకటపయ్య కాలనీ, శ్రీనివాసరావు తోట, కృష్ణబాబు కాలనీ, పార్వతి పురం, సంపత్ నగర్, రామానామ క్షేత్రం, అడపా వారి బజార్, ఆర్. అగ్రహారం, నల్లచెరువు ప్రాంతాలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందడంతో పాటు వోల్టేజ్ సమస్యలు పూర్తిగా పరిష్కరమవుతాయని, లైన్ లాసెస్ గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు. సుమారు 7500 మంది వినియోగదారులకు లబ్ధి చేకూరనున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా సురక్షిత తాగునీటి పథకాలకు కూడా నిరంతర విద్యుత్ అందుతుందని చెప్పారు. అలాగే ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచకుండా ప్రజలపై భారం తగ్గిస్తూ, చేనేత కార్మికులు, పూజారులకు ఉచిత విద్యుత్, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచిత సోలార్ ప్యానెల్స్ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. విద్యుత్ శాఖ అధికారులు సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నారని అభినందిస్తూ, త్వరలో ఆర్. అగ్రహారం వద్ద మరో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ ఉపకేంద్రం రాబోయే 10 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మించబడుతూ గుంటూరు పశ్చిమ అభివృద్ధికి మరో మైలురాయిగా నిలవనుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



- బాధితుల ఇంటికి వెళ్లి చెక్కులు అందజేసిన టీడీపీ నాయకులు

దుగ్గిరాల (జర్నలిస్ట్ ఫైల్ ): అనారోగ్యంతో బాధపడుతున్న దుగ్గిరాల గ్రామానికి చెందిన ముగ్గురికి మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు కాగా, బాధితుల ఇళ్ళ కు వెళ్లి నాయకులు చెక్కులు అందజేశారు, గ్రామానికి చెందిన చంగలశెట్టి శిరీష కి రూ. 32,501 లు, చల్ల సుధారాణి కి రూ. 23,920 లు, బట్ట నీలిమ దేవి కి రూ. 23,920 ల విలువైన చెక్కులు అందజేశారు. సహాయనిధి రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు, ఈ చెక్కులను అందజేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీఅనిత,టీడీపీ నాయకులు గూడూరు వెంకటరావు,దుగ్గిరాల యార్డ్ చైర్మన్ ఉన్నం జాన్సీ రాణి, కాకాబాబు,వెనిగళ్ళ కృష్ణ ప్రసాద్,నాయుడు బాబురావు,గార్ల కోటేశ్వరరావు పర్వతనేని హర్ష, కోటి యాదవ్, పున్నారావు, కరిముల్లా తదితరులు ఉన్నారు.

# అవసరాన్ని గుర్తించి సాయం చేసే రోటరీ సభ్యుల ఔదార్యం ఆదర్శనీయం

- సబ్ కలెక్టర్ లక్ష్మీకుమారి



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్): వేగంగా వెళుతున్న రైలు నుండి ప్రమాద వశాత్తు జారి పడి మరణించిన గోరక్ పూర్ యువకుడి భౌతిక కాయాన్ని,అతని స్వస్థలానికి చేర్చేందుకు రోటరీ క్లబ్ సభ్యులు ఆర్థిక సహకారం అందించే విషయంలో చూపిన ఔదార్యం అభినందనీయమని సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి రోటరీ సభ్యులను అభినందించారు. ఈనెల 3వతేదీన కేరళ నుండి తన స్వస్థలమైన జార్కండ్ రాష్ట్రంలోని గోరక్ పూర్ వెళుతున్న కార్తీక్ ముండా అనే యువకుడు, తెనాలి ప్రాంతంలో, ప్రమాద వశాత్తు రైలు నుండి జారిపడి మృత్యువాత పడ్డాడు, రైల్వే పోలీసులు కార్తీక్ ముండా భౌతిక కాయాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరచి, సమాచారాన్ని, మృతుని బంధువులకు తెలియజేశారు. జార్కండ్ ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఈవిషయమై గుంటూరు జిల్లా కలెక్టర్ కు,చేసిన విజ్ఞాపన మేరకు, మృతదేహాన్ని జార్కండ్ చేర్చేందుకు అయ్యే ఖర్చు 50వేలలో, 30వేల రూపాయలు రోటరీ సభ్యులు సబ్ కలెక్టర్ లక్ష్మికుమారి చేతుల మీదుగా మృతుడు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా రోటరీ బాధ్యులను సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి అభినందించారు. మృతుడి వద్ద ఉన్న, ప్రయాణ టికెట్ ఆధారంగా ప్రభుత్వ పరంగా, ప్రమాద భీమ లభిస్తుందని, అందుకు అవసరమైన తోడ్పాటు ప్రభుత్వ పరంగా ఈప్రాంతం నుండి అందజేస్తామన్నారు. మండల తహశీల్దార్ కెవి. గోపాలకృష్ణ మాట్లాడుతు బ్రతుకు తెరువు కోసం తన స్వస్థలం నుండి వెళ్ళి కేరళ రాష్ట్రంలో ఉంటూ పనులు చేసుకునే, కర్తీక్ ముండా పెళ్ళి చూపుల కోసం తన ఇంటికి వెళ్ళే ప్రయాణంలో, రాష్ట్రం కాని రాష్ట్రంలో విగతజీవి కావడం అత్యంత బాధాకరమని, మృతిడి బౌతిక కాయాన్ని అతని స్వస్థలానికి చేర్చడం కోసం, సహాయం కోరిన వెంటనే స్పందించి సాయం అందించిన రోటరీ సభ్యుల తోడ్పాటును అభినందించారు. కార్యక్రమంలో రోటరీ జిల్లా అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్, కన్నెగంటి మురళీకృష్ణ, రోటరీ వైకుంఠపురం అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్రావ్,చేతన్ రాజ్ కొఠారీ,గుమ్మడి ప్రసాద్,రాజేంద్రప్రసాద్, కిరణ్, రాజశేఖరరెడ్డి తదితరులున్నారు.

## మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు మంగళగిరి మోడల్ లైబ్రరీలో కొనసాగుతున్న ఉచిత విజ్ఞాన శిబిరం



మంగళగిరి, (జర్నలిస్ట్ ఫైల్ ): మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు మంగళగిరి మోడల్ లైబ్రరీలో నిర్వహిస్తున్న ఉచిత విజ్ఞాన శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ రోజు మంగళగిరి పౌర గ్రంథాలయంలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించిన సమ్మర్ క్లాసులు ఎంతో సమర్థవంతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో 140 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గురువులు బోధించిన పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా విని, చురుకుగా పాల్గొంటూ విషయాలను సులభంగా అవగాహన చేసుకున్నారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థుల్లో కొత్త విషయాలపై ఆసక్తి పెరగడంతో పాటు, వారి జ్ఞానం మరింతగా విస్తరించడానికి తోడ్పడుతోంది. మొత్తం కార్యక్రమం క్రమబద్ధంగా, శ్రద్ధగా నిర్వహించబడింది. విద్యార్థుల అభివృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలు

# మంగళగిరి తాగునీటి సమస్యకు మంత్రి లోకేష్ చొరవతో శాశ్వత పరిష్కారం

- రూ. 393.74 కోట్ల వ్యయం తో డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం
- ఈ నెల 8న తాడేపల్లి లో శంకుస్థాపన చేయనున్న మంత్రి నారా లోకేష్

మంగళగిరి, (జర్నలిస్ట్ ఫైల్ ): మంగళగిరి ప్రజల చిరకాలంగా ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. మంత్రి నారా లోకేష్ చొరవతో రూ. 393.74 కోట్ల వ్యయం తో ప్రతిష్టాత్మక డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారు. ఈ నెల 8వ తేదీ ఉదయం 8:30 గంటలకు తాడేపల్లి సలాం సెంటర్ వద్ద ఈ ప్రాజెక్ట్‌కు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.
ఈ ప్రాజెక్ట్ అమలు ద్వారా మంగళగిరి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి రానుంది.
ఈ కార్యక్రమంతో మంగళగిరి ప్రజల దీర్ఘకాలిక నీటి సమస్యకు పరిష్కారం లభించనుండగా, ప్రాంత అభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలవనుంది.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా ఎక్స్ చంద్రబాబు నాయుడు ఈ నెల 13వ తేదీన మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలో పర్యటించనున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ పర్యటన ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక ప్రైవేటు ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంది. ఈ మేరకు ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లలో ఎటువంటి లోటు పాటు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కే శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# సప్లమెంటరీలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలి



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) : పదవి తరగతి సప్లమెంటరీలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అన్నారు. పదవి తరగతి సప్లమెంటరీ పరీక్షలు, ఒకటవ తరగతిలో పిల్లలను చేర్పించడంపై బుధవారం జిల్లా కలెక్టర్ విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు స్టడీ అవర్స్ నిర్వహించాలని, ప్రతి విద్యార్థి హాజరు కావాలని స్పష్టం చేశారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు స్టడీ అవర్స్ విధిగా జరగాలని ఆదేశించారు. 20 రోజుల పాటు జరిగే స్టడీ అవర్స్ లో విద్యార్థి ఏ విభాగంలో వెనుకబడి ఉన్నాడో గుర్తించాలని, మంచి తర్ఫీదు అందించి వారిలో విజ్ఞాన తృష్ణ పెంచడంతో పాటు సమర్థత పెంచాలని అన్నారు. ప్రతి ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు ఇందులో శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. విద్యార్థి ఏ సబ్జెక్టు లో ఫెయిల్ అయినా, ఉపాధ్యాయులు అందరూ బాధ్యత వహిస్తారని హెచ్చరించారు. పదవ తరగతిలో తప్పిన విద్యార్థులు అందరూ సప్లిమెంటరీ పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని పేర్కొన్నారు. విద్యార్థులు స్వయంగా ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా పరీక్షలు రాసి వారి భవిష్యత్తుకు పునాదులు పడాలని సూచించారు.

### ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేరాలి

ఐదవ సంవత్సరం పూర్తి చేసుకున్న ప్రతి చిన్నారి ఒకటవ తరగతికి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని జిల్లా కలెక్టర్ అన్నారు. స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు సిబ్బంది అంచనాల మేరకు ఐదు సంవత్సరాలు పూర్తి అయిన చిన్నారులు 22,672 మంది ఉన్నారని, అయితే కనీసం 12,470 మంది పిల్లలను చేర్పించాలని లక్ష్యం నిర్ణయించడం జరిగిందన్నారు. లక్ష్యం సాధించాలని స్పష్టం చేశారు. ఒకటవ తరగతిలోకి ఇప్పటి వరకు 30 శాతం మాత్రమే ఎన్రోల్మెంట్ జరిగిందన్నారు. మంగళగిరి, గుంటూరు, తెనాలి, కొల్లిపర, చేబ్రోలు మండలాలు లక్ష్యాలను చేరుకోవడంలో వెనుకబడి ఉన్నాయని తెలిపారు.
అంగన్వాడీ కేంద్రాల నుండి ఐదు సంవత్సరాలు నిండి బయటకు వస్తున్న చిన్నారులు 10,679 మంది ఉన్నారని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త, ప్రధాన ఉపాధ్యాయుడు సమన్వయం చేసుకోవడం ద్వారా ఆ చిన్నారులు అందరిని ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించవచ్చని చెప్పారు. పాఠశాలకు అనుసంధానం అయిన అంగన్వాడీ కేంద్రాలను ప్రణాళిక ప్రకారం సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.
ఆయా ప్రాంతాల్లో ఉన్న ఇతర ప్లే స్కూల్స్ ను కూడా గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలలలో ఎన్రోల్ చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యాధికులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, మౌలిక వసతులు, క్రీడా మైదానం ఉన్నాయని, ఉచితంగా మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని, నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ఒత్తిడి లేని విద్యను పొందుతున్నారని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.
పైసా ఖర్చు లేక ప్రామాణిక విద్య పొందుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలలో నో వేకెన్సీ బోర్డులు కనిపించాలని, ప్రభుత్వ పాఠశాలలలో ఎన్రోల్మెంట్ లో గుంటూరు జిల్లా ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా నిలవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా విద్యా శాఖ అధికారి డా. షేక్ సలీం భాషా, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# అతుకులు లేని జాతీయజెండా తయారుచేసిన చేనేత కళాకారుడు



○ రామలింగ సత్యనారాయణను అభినందించిన మంత్రి లోకేష్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : అశోక చక్రంతో సహా ఎటువంటి అతుకులు లేని జాతీయ జెండాను 8ఇ12 సైజులో తయారుచేసి పలు అంతర్జాతీయ రికార్డులు సాధించిన పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట వేమవరం గ్రామానికి చెందిన చేనేత కళాకారుడు రుద్రాక్షల రామలింగ సత్యనారాయణ  రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ ను ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ టాలెండ్ అవార్డు (ఞుఞు, ఖయు), భారత్ టాలెంట్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సాధించిన రామలింగ సత్యనారాయణ... తొలుత రాష్ట్ర ప్రభుత్వం ఎగురవేసే 6ఇ12 జెండాను, తర్వాత ఎర్రకోటపై ఎగురవేసే 8ఐ12 జాతీయ జెండాలను తయారుచేశారు. జాతీయ పతాక రూపశిల్పి శ్రీ పింగళి వెంకయ్య స్ఫూర్తితో తాను తయారు చేసిన జాతీయజెండా ఒక్కసారైనా ఎర్రకోట పై ఎగరాలి, భారత దేశంలోనే అత్యంత అరుదైన ఏకవస్త్ర చేనేత జాతీయ జెండాగా మన ఆంధ్రప్రదేశ్ కి గుర్తింపు రావాలన్నదే తన ఆకాంక్షగా రామలింగ సత్యనారాయణ చెప్పారు. ఇది ప్రపంచంలోనే అత్యంత అరుదైన చేనేత జాతీయ జెండా (8ఐ12). ఏకరీతిగా అశోక్ చక్రంలో దారాల అల్లిక చాలా కష్టమైనది. చిన్న పొరపాటు వచ్చినా మరలా మొదటి నుంచి అల్లిక ప్రారంభించాలి. అందుకనే ఎక్కువ సమయం (సుమారు 6 నెలలు) తీసుకుంటుంది. అన్నీ సజావుగా సాగితే తొందరగా పూర్తి అవుతుందని అన్నారు. జాతీయ జెండాలోని అశోకచక్రం నేతలో రావాలంటే 1200 గళ్ల గ్రాఫ్ అవసరం. ఒక్క గడి తేడా లేకుండా, మూడు రంగుల దారాలు ఒకదానికి మరొకటి కలవకుండా లింక్ వేసుకుని నేయాల్సి ఉందని తెలిపారు. తన మనసుకు దగ్గరైన చేనేతతో అతుకులులేని జాతీయ జెండా తయారుచేసిన రామలింగ సత్యనారాయణ కృషిని మంత్రి లోకేష్ అభినందించారు.

# ముస్లిం విద్యార్థులకు వక్ఫ్ బోర్డు టాలెంట్ టెస్ట్

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** : ముస్లిం విద్యార్థులకు వక్ఫ్ బోర్డు నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ను సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ మరియు ఆడిటర్ ఖాజా మస్తాన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వక్ఫ్ ఎడ్యుకేషన్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "తాలీం-ఎ-హునర్ టాలెంట్ టెస్ట్" కార్యక్రమాన్ని వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని  తెలిపారు. పేద ముస్లింలు విద్య పరంగా అభివృద్ధి సాధించినప్పుడే సమాజంలో ఉన్న ఆర్థిక అసమానతలు తగ్గుముఖం పడతాయని, అందుకే ఈ టాలెంట్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారికి ఐ.ఐ.టి జె.ఇ.ఇ, నీట్, ఎంసెట్ లకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్  అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు వక్ఫ్ బోర్డు చైర్మన్ రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పేద,  మధ్య తరగతి ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోటీ పరీక్షలకు సరైన మార్గదర్శకత్వం, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనే విద్యార్థులు  వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు, సందేహాలకు హెల్ప్ లైన్ నంబర్లకు 091-6303325356, 8978452495 ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. గుంటూరు జిల్లా ముస్లిం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. దరఖాస్తు తేదీలు, పరీక్ష వివరాలు నోటిఫికేషన్, వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు.

# జనతా వారధి వినతులపై వేగంగా స్పందించాలి




○ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు  పీవీఎన్ మాధవ్

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్)** :ప్రజల నుంచి వచ్చిన వినతులపై త్వరితగతిన స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అధికారులకు సూచించారు.

మంగళవారం విజయవాడలోని బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన "జనతా వారధి" సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు నేరుగా పార్టీ దృష్టికి వస్తున్నాయని, వాటిని ప్రాధాన్యతగా పరిగణించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని పేర్కొన్నారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని నమోదు చేసి, వాటి పరిష్కారానికి సమయపాలనతో చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం లేకుండా అధికారులు, పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.ప్రభుత్వ పథకాల అమలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, స్థానిక సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడంలో జనతా వారధి కీలక వేదికగా నిలుస్తుందని తెలిపారు.

జనతా వారధి ద్వారా వచ్చిన పలు వినతులపై సమావేశంలో విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. సమావేశంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పార్టీ నాయకులు, జనతా వారధి బాధ్యులు పాల్గొని తమ తమ ప్రాంతాల్లో అందిన వినతులు, వాటి తీరుతెన్నులపై నివేదికలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు, విభాగాధిపతులు, జిల్లా



# బూత్ స్థాయి నుంచి బీజేపీ బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ





○ కార్యకర్తలను శక్తివంతమైన నాయకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

○ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

**శ్రీకాకుళం (జర్నలిస్ట్ ఫైల్)** : పోలింగ్ బూత్ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతి కార్యకర్తను సమర్థ నాయకుడిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్-2026 రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రశిక్షణ కార్యశాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ ఆవిర్భావం, సాంస్కృతిక జాతీయవాదం, అంత్యోదయ సిద్ధాంతాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే ప్రధాన శక్తి అని, ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను లోతుగా అర్థం చేసుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

గ్రామస్థాయిలో నుంచి జాతీయ స్థాయి వరకు పార్టీ విస్తరణకు క్రమశిక్షణ, సేవాభావం, నిబద్ధత అత్యవసరమని పేర్కొన్నారు.

పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలు సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతికి మార్గదర్శకాలని, ఆ దిశగా పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రశిక్షణ కార్యక్రమాల ద్వారా కార్యకర్తలలో నాయకత్వ లక్షణాలు పెంపొందించి, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఆయన వివరించారు.

# ఒక్క ఓటుతో చరిత్ర సృష్టి - బిజెపి ఇంచార్జ్ అంచనా నిజమైంది!



**అమరావతి( జర్నలిస్ట్ ఫైల్)** : తమిళనాడులోని తిరుపత్తూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన అసాధారణ రాజకీయ పరిణామం యావద్దేశం దృష్టిని ఆకర్షిస్తోంది. అక్కడ కేవలం ఒక్క ఓటు తేడాతో డిఎంకె మంత్రి పరాజయం పాలు కాగా, టీవీకే అభ్యర్థి విజయం సాధించారు. అయితే ఈ ఫలితం కంటే ఎక్కువగా చర్చకు దారి తీస్తున్నది - ఎన్నికలకు రెండు నెలల ముందే బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ కొక్కెర శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బిజెపి నాయకుడు కొక్కెర శ్రీనివాస్‌ను జాతీయ నాయకత్వం తిరుపత్తూర్ నియోజకవర్గానికి ఎన్నికల ఇంచార్జ్‌గా నియమించింది. ఆయన మార్చి 6 నుండి ఏప్రిల్ 25 వరకు - అంటే పూర్తి 45 రోజులు - నియోజకవర్గంలోనే నివసిస్తూ, ఏడు మండలాల్లో నిరంతరం పర్యటించారు.

ఈ పర్యటనల్లో ఆయన ప్రతి సమావేశంలో ఒకే అంశాన్ని పదే పదే నొక్కి చెప్పారు - "ఒక్క ఓటు రాజకీయ విధిని మార్చగలదు", "ఒక్క ఓటు గెలుపును నిర్ణయిస్తుంది", "ఈ ఒక్క ఓటు చరిత్రను మార్చగలదు" అని కార్యకర్తలకు స్పష్టంగా వివరించారు. మిత్రపక్షాలైన అన్నాడిఎంకె, ఎవిఎంకె సమావేశాల్లో కూడా ఇదే సందేశాన్ని అనేక ఉదాహరణలతో చాటారు.

ఆ మాటలు అప్పట్లో కార్యకర్తలకు సాధారణ ఉత్సాహపర్చే మాటలుగా అనిపించాయి. కానీ మే 4న ఫలితాలు వెలువడిన తర్వాత వారి అభిప్రాయం పూర్తిగా మారిపోయింది.

"అప్పట్లో ఆయన చెప్పినప్పుడు దాని అర్థం పూర్తిగా తెలియలేదు. కానీ చాలా స్పష్టంగా, పలుమార్లు 'ఒక్క ఓటు' గురించి చెప్పడం ఇప్పుడు మాకు ఆశ్చర్యం కలిగిస్తోంది" అని స్థానిక బిజెపి నాయకులు చెప్తున్నారు.

దేశంలో మరెక్కడా లేని విధంగా ఒక్క ఓటు తేడాతో ఫలితం నిర్ణయమైన నియోజకవర్గంలో - ఇంచార్జ్ అదే మాటలు ముందే చెప్పడం - ఇప్పుడు రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చకు దారి తీస్తోంది. బిజెపి ముందే పరిస్థితిని ఎంత నిర్దిష్టంగా అంచనా వేసిందన్న ప్రశ్న అన్ని పార్టీల్లో వినిపిస్తోంది.

ఈ సంఘటనపై ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా విస్తృత విశ్లేషణలు ప్రచురిస్తున్నాయి. "ఒక్క ఓటు" అంశం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీకి జాతీయ స్థాయి పేటెంట్



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** : గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలో ఉన్న విజ్ఞాన్స్ యూనివర్సిటీకు జాతీయ స్థాయి పేటెంట్ లభించినట్లు విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిశోర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, విశ్వవిద్యాలయంలోని బయోటెక్నాలజీ విభాగానికి చెందిన పరిశోధన విద్యార్థి అంపసాని చెన్నయ్య, డాక్టర్ కే. చంద్రశేఖర్‌లు సంయుక్తంగా ప్రతిపాదించిన పరిశోధనకు ఈ పేటెంట్ మంజూరైనట్లు వెల్లడించారు.

"పోర్టబుల్ సాయిల్ పెస్టిసైడ్ మానిటరింగ్ అండ్ అనాలిసిస్ కిట్" అనే అంశంపై చేసిన పరిశోధనకు ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఇండియా అథారిటీ సంస్థ పేటెంట్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పేటెంట్‌కు 20 సంవత్సరాలపాటు హక్కులు ఉండనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కిట్ వ్యవసాయ భూముల్లో పురుగు మందుల అవశేషాలను తక్షణమే గుర్తించి విశ్లేషించడానికి ఉపయోగపడుతుందని, రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారే అవకాశముందని వివరించారు.

ఇదే సందర్భంగా, విశ్వవిద్యాలయానికి చెందిన అధ్యాపకులు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. బయోటెక్ విభాగానికి చెందిన డాక్టర్ కే. చంద్రశేఖర్ (హెచ్--ఇండెక్స్ -- 43), ఫార్మసీ విభాగానికి చెందిన డాక్టర్ మిథున్ రుద్రపాల్ (హెచ్--ఇండెక్స్ -- 36) స్కోపస్‌లో అత్యుత్తమ హెచ్--ఇండెక్స్‌ను సాధించినట్లు చెప్పారు.

హెచ్--ఇండెక్స్ అనేది పరిశోధకుడి శాస్త్రీయ కృషిని అంచనా వేయడానికి ఉపయోగించే ముఖ్యమైన సూచిక. ఇది పరిశోధకుడు ప్రచురించిన పత్రాల సంఖ్య, ఆ పత్రాలకు లభించిన సైటేషన్లు, పరిశోధన ప్రభావం, సంబంధిత రంగంలో సగటుతో పోల్చినప్పుడు వాటి ప్రాముఖ్యత, రచయిత ప్రొఫైల్ ఖచ్చితత్వం వంటి అంశాల ఆధారంగా నిర్ణయించబడుతుందని వివరించారు.

జాతీయ స్థాయి పేటెంట్ సాధించిన పరిశోధన విద్యార్థి అంపసాని చెన్నయ్య, డాక్టర్ కే. చంద్రశేఖర్, అలాగే ఉత్తమ హెచ్--ఇండెక్స్ సాధించిన డాక్టర్ మిథున్ రుద్రపాల్, డాక్టర్ కే. చంద్రశేఖర్‌లను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిశోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు ప్రత్యేకంగా అభినందించారు.

# వైద్య మిత్రాల జీతాలు వెంటనే చెల్లించాలి

**వినుకొండ(జర్నలిస్ట్ ఫైల్)** : డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న వైద్య మిత్రాల జీతాలు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వైద్య మిత్ర దళిత గిరిజన కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైద్య మిత్రాలు, టీం లీడర్లు, జిల్లా మేనేజర్లు కలిపి సుమారు 2000 మంది సిబ్బంది ఈ పథకంలో పనిచేస్తున్నారని తెలిపారు. అయితే మార్చి, ఏప్రిల్ నెలల జీతాలు ఇప్పటివరకు అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న వీరికి జీతాలు ఆలస్యమవడం వల్ల శ్రీరామనవమి, గుడ్ ఫ్రైడే వంటి పండుగలను కూడా జరుపుకోలేకపోయామని చెప్పారు. నిత్యావసర సరుకులు, పెట్రోలు, కూరగాయలు, ఇంటి అద్దెలు చెల్లించడంలో తీవ్ర కష్టాలు ఎదురవుతున్నాయని తెలిపారు.తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లినా, బడ్జెట్ అందలేదని సమాధానం ఇస్తున్నారని విమర్శించారు. ఈ ఉద్యోగులలో చాలా మంది కుటుంబ పోషణ పూర్తిగా ఈ జీతంపైనే ఆధారపడి ఉందని, ఆలస్యం వల్ల జీవనోపాధి సంక్షోభంలో పడుతున్నారని పేర్కొన్నారు.ఇంకా షుగర్, బీపీ, గుండె జబ్బులతో బాధపడుతున్న పలువురు వైద్య మిత్రాలకు మందులు కొనుగోలు చేయడానికి కూడా డబ్బులు లేకపోవడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోందన్నారు.మూడు నెలలు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంటనే స్పందించి పెండింగ్ జీతాలను విడుదల చేయాలని మాచర్ల బుజ్జి విజ్ఞప్తి చేశారు.

# బెంగాల్ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముహూర్తం ఖరారు

**కోల్‌కతా (జర్నలిస్ట్ ఫైల్)** : పశ్చిమ బెంగాల్‌లో ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. దీంతో భారతీయ జనతా పార్టీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తుంది. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే అంశంపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. వారిలో ఒకరిని ఎంపిక చేసేందుకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రాష్ట్రానికి చెందిన కీలక నేతలతో వరుసగా చర్చలు జరుపుతోంది. అయితే పశ్చిమ బెంగాల్ రాజకీయాలకు సంబంధించిన కీలక పరిణామం చోటు చేసుకుంది. మే 9వ తేదీ (శనివారం) ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య బుధవారం కోల్‌కతాలో ప్రకటించారు. ఉదయం10 గంటలకు మహానగరంలోని ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు.గురువారం సాయంత్రం కోల్‌కతాలో శాసనసభా పక్ష సమావేశం జరుగుతుందని సమీక్ భట్టాచార్య తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభా పక్ష నేతను పార్టీ ఎమ్మెల్యేలు అంతా కలిసి ఎన్నుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్రం మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే నాయకులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు.ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా కొలువుదీరనున్న మంత్రి వర్గంలో దాదాపు 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర నాయకత్వం చెబుతుంది. మరోవైపు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇప్పటికే దృష్టి

# జులై 15 వరకు సిఫారసు లేఖల రద్దు... తిరమలలో వినూత్న మార్పులు

**తిరుమల (జర్నలిస్ట్ ఫైల్)** : తిరుమల శ్రీవారి భక్తులకు సత్వర దర్శనం కల్పించడమే పరమావధిగా టీటీడీ పాలక మండలి సంచలన నిర్ణయాలు తీసుకుంది. సామాన్య భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని జులై 15వ తేదీ వరకు వీఐపీ సిఫార్సు లేఖలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని తగ్గించడంతో పాటు అలిపిరి టోల్ గేట్ వద్ద వాహనాల రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనుంది. తిరుమల ఆధ్యాత్మిక శోభను పెంచేలా అక్కడి వీధులకు కొత్త పేర్లు పెట్టాలని టీటీడీ బోర్డు నిర్ణయించింది.

ఆధ్యాత్మిక సేవే కాకుండా కళలకు, ఉద్యోగుల సంక్షేమానికి టీటీడీ అగ్రతాంబూలం ఇచ్చింది. ప్రముఖ సంగీత విద్వాంసురాలు శోభారాజ్‌ని టీటీడీ ఆస్థాన విద్వాంసురాలుగా నియమించింది. ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిన బోర్డు టీటీడీ హెల్త్ స్కీమ్ పరిమితిని 5 లక్షల రూపాయలకు పెంచింది. ఇక ఉద్యోగుల ఇంటి స్థలాల అభివృద్ధికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోరికను సైతం నెరవేర్చింది. ఇకపై కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి కూడా అధికారిక ఐడీ కార్డులు, స్వామివారి దర్శనం, లడ్డూ కార్డులు మంజూరు చేయాలని టీటీడీ నిర్ణయించింది. ఈ నిర్ణయాల ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందిలో నూతనోత్సాహం నింపడమే కాకుండా సామాన్య భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలందించే దిశగా టీటీడీ అడుగులు వేస్తోంది. పాలక మండలి తీసుకున్న ఈ సమగ్ర నిర్ణయాలు అటు భక్తుల నుంచి ఇటు సిబ్బంది నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# 15న సీఎం చేతుల మీదుగా ఏరోస్పేస్ సెంటర్ పనులకు భూమి పూజ : బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** :యువతరం భవిష్యత్తును తీర్చిదిద్దేలా వారికి అన్ని విధాలా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధమవుతుంది. ఈ మేరకు భవిష్యత్తులో ఏయే రంగాల్లో అవకాశాలు ఉంటాయో గుర్తించడంతో పాటు ఆయా రంగాల్లో వారిలో నైపుణ్యాన్ని పెంచడంపై ఇప్పటి నుంచే దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఏపీలో సత్యసాయి జిల్లా పుట్టపర్తి కేంద్రంగా భారీ ఏరోస్పేస్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

ఈనెల మే 15న పుట్టపర్తిలో ఏరోస్పేస్ సెంటర్ పనులకు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్, రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడులు భూమి పూజ నిర్వహించనున్నట్లు బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి చెప్పారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. డీఆర్డీఓ పుట్టపర్తిలోని ఎయిర్?పోర్టు వెనుక భూముల్లో ఏరోస్పేస్ సెంటర్ ఏర్పాటు చేయనుందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు గాను 600 ఎకరాల భూమి కేటాయించిందని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా 140 ఎకరాల్లో తొలిదశ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు విష్ణువర్ధన్?రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. ఈ నెల 15న రక్షణశాఖ మంత్రి రాజ్?నాథ్?సింగ్, సీఎం చంద్రబాబు, పరిశ్రమలశాఖ మంత్రి నారా లోకేశ్?లతో కలిసి భూమి పూజను నిర్వహిస్తారని తెలిపారు. తొలిదశ పనులు వచ్చే ఏడాది సెప్టంబర్?లోపు పూర్తికానున్నాయని ఆయన అన్నారు. అదే విధంగా యుద్ధ విమానాల తయారీ, పరీక్షలు నిర్వహిస్తారని గుర్తు చేశారు. ప్రధాన పరిశ్రమకు అనుబంధంగా మరో ఏడు పరిశ్రమలు రానున్నట్లు బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.

ఏరోస్పేస్ డిఫెన్స్? పాలసీ-4.0: ఏరో స్పేస్, రక్షణ విభాగాల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా ఏపీ ఏరోస్పేస్, రక్షణ విధానం-4.0ను రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించింది.

2025-2030 మధ్య అమల్లో ఉండేలా సరికొత్త విధానాలతో పాలసీని అమల్లోకి తెచ్చింది. ఏరో స్పేస్, రక్షణ విభాగాల్లో ఎంఎస్?ఎంఈలు, స్టార్టప్‌లు, భారీ సంస్థలు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆదేశాల్లో తెలిపింది. ఏరో స్పేస్, రక్షణ విభాగ క్లస్టర్‌ల కోసం రాష్ట్రంలో పలుచోట్ల యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల కొత్త పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యమని తెలిపిన ప్రభుత్వం, దీనికోసం హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో సబ్-సెక్టార్ కేంద్రీకృత ఎంఎస్?ఎంఈ పార్కులను పెద్దఎత్తున అభివృద్ధి చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపింది.

"మే 15న పుట్టపర్తిలో ఏరోస్పేస్ సెంటర్ పనులకు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్, రాష్ట్ర సీఎం చంద్రబాబు చేతులమీదుగా భూమి పూజ నిర్వహించనున్నారు. పుట్టపర్తిలోని ఎయిర్?పోర్టు వెనుక భూముల్లో ఏరోస్పేస్ సెంటర్?ను డీఆర్డీఓ ఏర్పాటు చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు గాను 600 ఎకరాల భూమి కేటాయించింది. ఇందులో భాగంగా 140 ఎకరాల్లో తొలిదశ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.

ఈ తొలిదశ పనులు వచ్చే ఏడాది సెప్టంబర్?లోపు పూర్తికానున్నాయి. అంతేకాకుండా పరిశ్రమకు అనుబంధంగా ఉండేందుకు అదనంగా మరో ఏడు పరిశ్రమలు రానున్నాయి"

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467